కర్నూలు | నంద్యాల
వార్త
27 సెప్టెంబర్, 2024 శుక్రవారం పేజీలు 4


# శ్రీగిరిలో లోకకల్యాణార్థం శాంతిహోమం



**శ్రీశైలంప్రాజెక్టు, సెప్టెంబర్26, ప్రభాతవార్త**
శ్రీశైలమహపుణ్యక్షేత్రంలో లోకకల్యాణార్థం గురువారంనాడు దేవస్థానం శాంతిహోమాన్ని నిర్వహించడం జరిగింది. రాష్ట్ర దేవదాయ ధర్మదాయశాఖ ఉత్తర్వుల మేరకు ఈ శాంతి హోమాన్ని నిర్వహించారు. ఉదయం వేకువజామున గం.5.00ల నుంచి ఆలయప్రాంగణంలోని అమ్మవారి యాగశాలలో ఈ హోమం చెసారు. ఈ హోమా ప్రారంభ పూజలలోను మరియు పూర్ణహుతి కార్యక్రమంలో దేవస్థానం ఈఓ దంతూలూరి పెద్దిరాజు దంపతులు పాల్గొన్నారు. కాగా ఈ ఉదయం ముందుగా అర్చకస్వాములు, వేదపండితులు లోకకల్యాణాన్నికాంక్షిస్తూ సంకల్పాన్ని పఠించారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహగణపతిపూజ నిర్వహించడం జరిగింది. గణపతి పూజ తరువాత పుణ్యాహవచనం జరిపించబడింది. తరువాత పంచగవ్యప్రాశన కార్యక్రమం జరిగింది. అనంతరం ఋత్విగ్వరణం జరిపించబడింది. ఈ ఋత్విగ్వరణంలో శాంతిహోమములో ఆయా వైదిక కార్యక్రమాలను నిర్వహించమని ఋత్వికులను ఆహ్వానించడం జరిగింది. తరువాత హోమ కార్యక్రమంలో బాగంగానే మండపారాధన, పవమానహోమం, కుషా ్మండ హోమం, రాక్షోఘ్నసూక్తహోమం, శాంతిహోమం, పూర్ణహుతి జరిపించబడ్డాయి. ఈశాంతిహోమ కార్యక్రమాన్ని పురస్కరించుకోని భాగవతంలోని గంగావతరణఘట్ట పారాయణం కూడా జరిపించబడింది. కాగా ఈ హోమ కార్యక్రమములో పలువురు అర్చకస్వాములు, వేదపండింతుల పాల్గోన్నారు.

## నాపేరు చెప్పుకొని బెదిరిస్తే..
# పోలీసులకు ఫిర్యాదు చేయండి..!

- చట్టవిరుద్ధమైన కార్యకలాపాలను నేను ఎప్పటికి ప్రోత్సహించను
- రాష్ట్ర మంత్రి టీజీ భరత్

**కర్నూలు హాస్పిటల్, సెప్టెంబర్ 26, ప్రభాతవార్తః**
తన పేరు చెప్పుకొని ఏవరైనా బెదిరింపులకు పాల్పడితే వారిపై వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్‌ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. తనపేరు వాడుతూ డబ్బుల కోసం బెదిరిస్తున్నట్లు వస్తున్న వార్తలపై మంత్రి టీజీ భరత్ ఘాటుగా స్పందించారు. చట్ట విరుద్ధమైన కార్యకలాపాలను తాను ఎప్పటికి ప్రోత్సహించనని టీజీ భరత చెప్పారు. నిజాయితీగా ఉంటూ దశాబ్దాలుగా ప్రజాక్షేత్రంలో ఉన్నామని తన పేరును దుర్వినియోగం చేస్తు ప్రజలను, ఇతర వర్గాలను ఇబ్బందులు పెడితే సహించబోనన్నారు. తాము ఏపనిచేసినా పారదర్శకంగా ఉంటుందని ఇదిఎప్పటికి ఇలాగే కొనసాగుతుందన్నారు. ప్రజలందరు ఇది గుర్తించుకోవాలని ఆయన కోరారు. అవినీతి పరులు, అక్రమార్కుల నుండి ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా ధైర్యంగా ముందుకొచ్చి పోలీసులకు ఫిర్యాదు చేయాలని మంత్రి టీజీ భరత ఒక ప్రకటన ద్వారా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



# రాష్ట్ర అభివృద్ధి.. ప్రభుత్వ లక్ష్యం..!

- మాట ఇచ్చిన ప్రతి హామీ నెరవేరుస్తాం..
- బైపాస్, మెడికల్ కాలేజీ, నీటి సమస్య, రోడ్ల వెడల్పు పూర్తి చేస్తాం..
- కొంకా కుటుంబంపై ప్రశంసలు కరిపించిన తిక్కారెడ్డి
- కబ్జాలు అన్న మాట వినపడకూడదు : ఎమ్మెల్యే డాక్టర్ పార్ధసారధి





**ఆదోని, సెప్టెంబరు 26, ప్రభాతవార్త**
గురువారం పట్టణంలోని వైఎంకె స్కూల్ గ్రౌండ్‌లో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఇంచార్ జ తిక్కారెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ముందు కూటమిలో భాగంగా బిజెపి అభ్యర్థి డాక్టర్ పార్థసారథిని నియమించడం జరిగిందని ఆ వ్యక్తిని గెలిపించుకోవాల్సి న బాధ్యత మీనాక్షినాయుడుపై ఉంచుతున్నానని సిఎం చంద్రబాబునాయుడు అన్నారని ఆ మాటకు కట్టుబడి తెలుగుదేశం, జనసేన కూటమి సభ్యులందరు కలిసి బిజెపి అభ్యర్థి పార్థసారథిని ఎమ్మెల్యేగా గెలిపించి మాట నిలబెట్టుకున్నారని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అభివృద్ధి చేసి చూపిస్తారని గతంలో వైసిపి ప్రభుత్వం ఐదేళ్లుగా చేసింది ఏమీ లేదని కూటమి ప్రభుత్వం ఏర్పడి వందరోజులు మాత్రమే అయ్యిందని అయినా ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో భాగంగా వృద్దులు, వితంతు, వికలాంగుల కళ్లల్లో ఆనందం చూసేందుకు రూ.3వేలు ఉన్న పించన్‌ను ఏకంగా ఒకే దఫాలో రూ.1000లు పెంచి మొత్తం రూ.4వేలను ఎన్నికల ముందు ఇచ్చిన హామీలో భాగంగా మూడు నెలలు కలిపి ఒక్కో పించన్‌దారునికి మొదటి దశలోనే రూ.7వేలను అందించిన ఘనత చంద్రబాబుదేనన్నారు. గతంలో టిడిపి హయాంలో పేదల కడుపు నింపేందుకు అన్నాక్యాంటీన్లను ఏర్పాటు చేస్తే వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేదల కడుపు కొట్టేందుకు ఆ క్యాంటీన్లను తొలగించి సచివాలయాలు ఏర్పాటు చేశారని వైసిపి ప్రభుత్వం పేదల కడుపు కొట్టేదని తెదేపా ప్రభుత్వం పేదల కడుపు నింపే ప్రభుత్వమన్నారు. ఆదోని నియోజకవర్గం అభివృద్ధి చేసేందుకు ఆదోనిలో బైపాస్, రోడ్ల వెడల్పు, నీటి సమస్య పరిష్కారం కోసం ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి భుజస్కంధాలపై ఉంచామని వీటిని కూడా పరిష్కరిస్తారని తిక్కారెడ్డి ప్రజలకు తెలియజేశారు.

ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి మాట్లాడుతూ.. గత వైసిపి ప్రభుత్వంలో సామాన్య ప్రజల సమస్యలు పరిష్కరించకుండ కొందరు రౌడీలు ఉదయం తెల్లారితే ఎవరి స్థలాన్ని కబ్జా చేద్దాం, కొందిరిపై అక్రమ కేసులు బనాయించి భయాందోళనకు గురి చేయడం తప్ప ఆదోనిని అభివృద్ధి చేసిందేమీ లేదని .. నేను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత నా నియోజకవర్గంలో కబ్జాలు అన్న మాట వినపడకూడదని అలా ఎవరైనా చేసుకోవాలనుకుంటే నా నియోజకవర్గం వదిలి పక్క నియోజకవర్గంలో చేసుకోవాలన్నారు. మహిళలు అభివృద్ధి చెందితే దేశం, రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. అందుకే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ముఖ్యంగా మహిళలకే ఎక్కువ ప్రాధాన్యతను కల్పిస్తున్నాయన్నారు. టిడిపి ఇంచార్ జ, మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వంలో మూడు పార్టీల మద్య ఎలాంటి విభేదాలు లేవని మీనాక్షినాయుడు అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఎంతో పేరుగాంచిన శ్రీ తిరుమల వెంకన్న స్వామి లడ్డూను వైసిపి ప్రభుత్వం కల్తీ చేసిందంటే రాష్ట్రంలో అవినీతి ఏమాత్రం చేసి ఉండొచ్చొ ఇట్టే అర్థమవుతుందన్నారు. జనసేన ఇంచార్జ్ మల్లప్ప మాట్లాడుతూ.. మేము ఎక్కడున్నా ఎలా ఉన్నా మా కార్యకర్తల బాగోగుల కోసమే మా కూటమి ప్రభుత్వంలో నాయకులు కష్టపడుతున్నామని మల్లప్ప అన్నారు. ప్రతి విద్యార్థిని, విద్యార్థులకు విద్యను అందించడమే ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి వాల్మీకి ఉద్దేశమని టిడిపి మాజీ ఇంచార్ జ గుడిసె కృష్ణమ్మ అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ కృష్ణ, చైర్మన్ శాంత, మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ జైన్, బిజెపి నాయకులు కునిగిరి నీలకంఠ, టిడిపి నాయకులు భూపాల్‌చౌదరి, ఉమాపతి నాయుడు, ఉమ్మి సలీం, దేవేంద్రప్ప, నీలకంఠప్ప, తిమ్మప్ప, మాజీ సర్పంచ్ మాదవ, శివప్ప, బిజెపి నాయకులు రమాకాంత్, మల్లిక, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీశైలం మల్లన్న..
# హుండి ఆదాయం రూ.4.కోట్లు

**శ్రీశైలంప్రాజెక్టు, సెప్టెంబర్26, ప్రభాతవార్త :**
శ్రీశైలం మల్లన్నక్షేత్రం హుండి లెక్కింపులు గురువారంనాడు జరిగాయి. ఈక్రమంలోనే హుండీల లెక్కింపు ద్వారా దేవస్థానానికి రూ.4,00,65,375/-ల నగదు రాబడిగా లబించింది. ఇందులో ఆలయ హుండిల ద్వారా రూ.3,86,82,321/-లు మరియు అన్నప్రసాద వితరణ హుండీ 13,83,054/-లు మొత్తం 4,00,65,375/-లు లబించాయి. కాగా ఆలయ హుండిల రాబాడిని భక్తులు గత 35 రోజుల్లో సమర్పించడం జరిగింది. అదేవిధంగా 488-యుఎస్ఏ డాలర్లు, 12-కువైట్స్ దినార్స్, 6000 - ఉగాండా షిలింగ్ స్, 30-యుకె పౌండ్స్, 60-సింగపూర్ డాలర్లు, 20-హంకాంగ్ డాలర్లు, 10-ఈరోస్, 20-మలేషియా రింగిట్స్ మొదలైన విదేశీ కరెన్సీ కూడా ఈ హుండిల లెక్కింపులో లబించాయి. పటిష్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య సీసీ కెమెరాల నిఘాతో ఈ లెక్కింపును చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఈఓ డి.పెద్దిరాజు, డిఈఓ రమణమ్మ, పలువురు శాఖాధిపతులు, ఆయా విభాగాల పర్యవేక్షకులు, సిబ్బంది, శివసేవకులు పాల్గోన్నారు.



## పేదవాడు కూడా అసెంబ్లీ మెట్టు
# ఎక్కగలడని నిరూపించా

**: ఎమ్మెల్యే గిత్తా జయసూర్య**



**నందికొట్కూరుటౌన్, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త :**
రాజకీయం అంటే డబ్బుతో కూడుకున్న పని అని, కోట్లకు పడగలెత్తిన వారే అసెంబ్లీలో అడుగుపెడతారనే పరిస్థితులు ఉన్న నేపథ్యంలో నందికొట్కూరు నియోజకవర్గం నుంచి అతి సామాన్యుడను, పేదవాడైన తాను అసెంబ్లీ మెట్టు ఎక్కగలిగానని, ఒక్క తెలుగుదేశం పార్టీలోనే నాలాంటి వారికి ప్రోత్సాహం ఉందని, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన అవకాశం, నంద్యాల పార్లమెంట్ తెదేపా ఇన్‌చార్జ్ మాండ్ర శివానందరెడ్డి సహకారంతో తనకు ఎమ్మెల్యేగా ప్రజలకు సేవ చేసే అవకాశం దక్కిందని నందికొట్కూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్తా జయసూర్య అన్నారు. గురువారం పట్టణంలోని ప్యారడైస్ ఫంక్షన్‌హాల్‌లో ఇది మంచి ప్రభుత్వం ప్రజావేదిక కార్యక్రమం మున్సిపల్ కమిషనర్ బేబీ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గిత్తా జయసూర్య మాట్లాడుతూ నందికొట్కూరు నియోజకవర్గం ఎస్‌సిలకు కేటాయించినా వైసీపీ పార్టీ ఇతర ప్రాంతాల నుంచి సూట్‌కేసులతో వచ్చే వారికి అవకాశం కల్పించిందని, స్థానికులకు అవకాశం కల్పించలేదన్నారు. ఈ పరిస్థితుల్లో స్థానికుడైన తనకు తెదేపా అధిష్ఠానం ఎమ్మెల్యేగా అవకాశం కల్పించిందని, ఈ అవకాశం సద్వినియోగం చేసుకుని అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపెడతానన్నారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తుందన్నారు. చాలా మంది కొత్త పెన్షన్ల కోసం ఎదురు చూస్తున్నారని, అక్టోబర్ నెలలో ఈ పెన్షన్ల దరఖాస్తులు తీసుకుంటామన్నారు. అర్హతను బట్టి కొత్త పెన్షన్లను మంజూరు చేస్తామన్నారు. దీపావళి పండుగ నుంచి ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు. మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం సౌకర్యం కల్పించేందుకు ప్రభుత్వం నూతన బస్సులను కొనుగోలు చేసిందని, రాష్ట్రంలోని అన్ని డిపోల్లో బస్సుల నిర్వహణ చూసుకుని ఈ పథకం కూడా త్వరలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అమలు చేయనున్నారన్నారు. ముఖ్యంగా పొదుపు మహిళలకు రూ.10లక్షల వరకు వడ్డీలేని రుణాలను మంజూరు చేయనున్నామన్నారు. గత ప్రభుత్వం కొందరికి ఇళ్లు మంజూరు చేసినా వారికి ఎలాంటి ఆర్థిక సాయం చేయలేదన్నారు. ప్రాజెక్టులను వైసీపీ ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో రాష్ట్రంలో ప్రాజెక్టుల నిర్వహణ గాడి తప్పిందన్నారు. దీంతో సాగునీటి ప్రాజెక్టులపై అధార పడిన రైతాంగం తీవ్రంగా నష్టపోయిందన్నారు. పోలవరం ప్రాజెక్టు విషయంలో వైసీపీ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చూపిందన్నారు. రైతన్నల విషయానికి వస్తే కూడా వైసీపీ ప్రభుత్వం చిన్నచూపు చూసిందన్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి దోచుకోవడం దాచుకోవడానికే సరిపోవడంతో రాష్ట్రం అన్ని రంగాల్లో వెనక్కి మళ్లిందన్నారు. విజయవాడలో వరదలు వస్తే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వరద ప్రాంతాల్లో రేయింబవళ్లు పర్యటించి పరిస్థితిని చక్కదిద్ది బాధితులకు అండగా నిలిచారన్నారు. జగనన్న ప్రభుత్వం అన్న క్యాంటిన్‌లను తొలగించకుండా కొనసాగించాల్సి ందనని, అన్న క్యాంటిన్‌లను తొలగించి పేదవాడి కడుపు మీద కొట్టడాన్ని రాష్ట్ర ప్రజలు సహించలేకపోయారన్నారు. తెదేపా అధినేత చంద్రబాబునాయుడు ప్రకటించిన పథకాలన్నీ అమలు అవుతాయని జయసూర్య మహిళలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సుధాకరరెడ్డి, వైస్‌చైర్మన్ రబ్బాని, కౌన్సిలర్లు జాకీర్‌బాష, భాస్కరరెడ్డి, మందడి వాణి, తెదేపా నాయకులు మాండ్ర సురేంద్రనాథరెడ్డి, లాయర్ జాకీర్, ముర్తుజావలి, శ్రీనివాసరెడ్డి, రవీంద్రారరెడ్డి, వేణు, మెప్మా అధికారిణి శాంతకుమారి, తదితరులు పాల్గొన్నారు.

# అన్యాయాన్ని.. ఉపేక్షించేది లేదు

- ఆర్థికంగా నష్టపోయిన బాధితుడికి సత్వర న్యాయం చేయాలి
- శాంతిభద్రతల పరిరక్షణకు గట్టి చర్యలు తీసుకోవాలి : కర్నూలు రేంజ్ డిఐజి డా.కోయ ప్రవీణ్



**కర్నూలు, సెప్టెంబర్ 26, ప్రభాతవార్తః**
జిల్లా పోలీస్ కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో గురువారం జిల్లాలోని సబ్ డివిజన్ డిఎస్పీలు, సిఐలు, ఎస్ఐలతో కర్నూలు రేంజ్ డిఐజి డా.కోయ ప్రవీణ్ కర్నూలు జిల్లా ఎస్పీ బిందు మాదవ్, నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా డిఐజి మాట్లాడుతూ కర్నూలు, పత్తికొండ, ఆదోని, ఎమ్మిగనూరు సబ్ డివిజన్‌లో దీర్ఘకాలంగా ఉన్న పెండింగ్ కేసుల గురించిసమీక్షించారు. పోలీస్‌స్టేషన్‌ల వారిగా కేసుల పెండింగ్‌కు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో, పట్టణాల్లో అల్లరి మూకలు, ఫ్యాక్షన్ చరిత్ర గలవారిపై గట్టి చర్యలు తీసుకోవాలన్నారు. ముందస్తుగా బైండోవర్‌చేస్తు వారి ప్రవర్తనపై భవిష్యత్తులో నిఘా ఉంచాలన్నారు. అలాంటి ఘటనలు పునరావృత్తం కాకుండా అవసరమైతే రౌడీషీట్‌లు నమోదు చేయాలన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో గట్టి చర్యలు తీసుకోవాలన్నారు. ప్రాపర్టీ, చీటింగ్, సైబర్ ఫ్రాడ్స్‌ల కేసుల్లో ఫిర్యాదులు వస్తే వెంటనే కేసులు నమోదుచేయాలన్నారు. నిందితులను ట్రేస్ చేయాలన్నారు. నిందితుల బ్యాంకు ఖాతాల నుండి నగదు సీజ్ చేయాలన్నారు. రికవరీ చేసిన మొత్తాని ్న బాధితులకు అందజేయాలన్నారు. జిల్లా ఎస్పీ బిందు మాదవ్ మాట్లాడుతూ కర్నూలు రేంజ్ డిఐజి అదేశాలతో శాంతిభద్రతల పరిరక్షణకు గట్టి చర్యలు తీసుకుంటామన్నారు. నేర నివారణే ప్రధమధ్యేయంగా పోలీసులు పనిచేయాలన్నారు. విధి నిర్వహణలో అలసత్వం వహించిన వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. లా ంగ్ పెండింగ్ కేసుల గురించి సబ్ డివిజన్ల వారిగా అడిగి తెలుసుకున్నారు. విధుల్లో ప్రతిభ కనబరిచిన పోలీస్ అధికారులకు, సిబ్బంది ప్రశంస పత్రాలు, నగదు, రివార్డులు జిల్లా ఎస్పీ అందజేశారు. జిల్లా క్రైం రికార్డులలో ప్రతిభ కనబరిచిన వారిలో డిసిఆర్, డిసిఐ గుణశేఖర్‌బాబు, పోలీస్‌లు ఫరూక్ బాషా, ఆచారి, బాబా రామచంద్రుడులకు ప్రశంసపత్రాలు రివార్డులు అందజేశారు. ఈకార్యక్రమంలో లీగల్ అడ్వయిజర్ మల్లిఖార్జునరావు, డిఎస్పీలు వెంకటరామయ్య, శ్రీనివాసచారి, సోమన్న, ఉపేంద్రబాబు, శ్రీనివాసరావు, ట్రైనీ డిఎస్పీ ధీరజ్, సిఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

# కలెక్టరు కార్యాలయ ప్రాంగణంలోని కార్యాలయాలన్ని.. శుభ్రంగా ఉంచుకోవాలి

- జిల్లా కలెక్టరు పి రంజిత్ బాషా



**కర్నూలు విద్య, సెప్టెంబర్ 26, ప్రభాతవార్తః**
కలెక్టరు కార్యాలయ ప్రాంగణంలోని కార్యాలయాలన్ని శుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా కలెక్టరు పి రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని ఉన్న అన్ని కార్యాలయాలను కలెక్టరు సందర్శించి శుభ్రతను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ కలెక్టరేట్‌లో ఉన్న కార్యాలయాలన్ని శుభ్రంగా ఉండడంతో పాటు ప్రాంగణం అంతా శుభ్రంగా ఉంచేవిధంగా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో ఉన్న పార్కులను సక్రమంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కర్నూలు మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. కలెక్టరేట్ ప్రాంగణంలో ఎక్కడైనా గుంతలు ఉన్నట్లయితే వాటిని చిప్స్‌తో కవర్‌చేయాలని సంబంధిత అధికారులను కలెక్టరు ఆదేశించారు. తొలుత కలెక్టరు కార్యాలయానికి సబంధించిన రెవిన్యూ విభాగాలు, డిఆర్వో చాంబర్, డిపిఒ, ట్రెజరీ, సర్వే, కో అపరేటింగ్, వ్యవసాయ, డ్వామా, డిఆర్‌డిఏ, పశుసంవర్థకశాఖ, విద్యాశాఖ తదితర కార్యాలయాలను పరిశీలిస్తు కార్యాలయాలను మరింత శుభ్రంగా ఉంచుకోవాలని ఎట్టి పరిస్థితుల్లో కారిడార్‌లో చెత్తవేయరాదని బాత్‌రూంలను శుభ్రంగా ఉంచుకోవాలని కలెక్టరు అధికారులను అదేశించారు. కొన్నిశాఖల కార్యాలయాల బయట చెత్త ఎక్కువగా ఉందని ఎప్పటికప్పుడు చెత్తను క్లీన్ చేయించి శుభ్రంగా ఉంచుకోవాలని సంబంధిత శాఖల హెచ్‌ఓడిలకు సూచించారు. విద్యాశాఖ ఎదురుగా ఉన్న గ్రౌండ్‌ను సక్రమంగా నిర్వహించి శుభ్రంగా ఉంచుకోవాలని విద్యాశాఖ అధికారులను కలెక్టరు అదేశించారు. వాహనాల పార్కింగ్ క్రమబద్దంగా ఉండేలా శాఖలవారిగా వాహనాల పార్కింగ్‌కు స్థలాలను గురి ్తంచాలని కలెక్టరు అదేశించారు. ఈకార్యక్రమంలో జేసి బి నవ్య, అసిస్టెంట్ కలెక్టరు చల్లా కళ్యాణి, డిఆర్వో చిరంజీవి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి ఫరూక్‌ను మర్యాదపూర్వకంగా..
# కలిసిన మన్నె సుబ్బారెడ్డి

**నంద్యాల, సెప్టెంబరు 26, ప్రభాతవార్తప్రతినిధి**
రాష్ట్ర విత్తనాబివృద్ధి సంస్థ (సీడ్స్) చైర్మన్‌గ ఖనియమితులైన డోన్ టిడిపి మాజీ ఇంచార్జి మన్నెసుబ్బారెడ్డి మంత్రి ఫరూక్‌ను మర్యాద పూర్వకముగా గురువారముఎ కలిశారు. ఈసందర్భముగా మంత్రి ఫరూక్‌ను శాలువతో కప్పి పుష్పగుచ్చం ఇచ్చి సన్మానించారు. అనంతరము పలు అంశాలపై వారు చర్చించారు.




# ప్రజల అరోగ్య పరిరక్షణ కోసం మా ప్రభుత్వం నిత్యంశ్రమిస్తుంది

## : రూ కోటి 20లక్షలతో నూతన భవనము నిర్మాణము చేయిస్తా

**నంద్యాల, సెప్టెంబరు 26, ప్రభాతవార్తప్రతినిధి**
ప్రజల అరోగ్య పరిరక్షణ కోసం మా ప్రభుత్వం నిత్యము శ్రమిస్తున్నదని ప్రస్తుతము అద్దె భవనములో కొనసాగిస్తున్న, త్వరలోనే రూ కోటి 20లక్షలతో సొంత భవనము నిర్మిస్తామని అళ్లగడ్డ ఎంఎల్ఎ భూమా అఖిలప్రియ అన్నారు. గురువారము అళ్లగడ్డ మండల పరిదిలోని పడకండ్ల గ్రామంలో అర్బన్ హెల్త్ సెంటరు డియంహెచ్‌ఓతో కలిసి ప్రారంబించారు. ఈసందర్భముగా అమె మాటా ్లడుతూ ప్రస్తుతము ఇది ఒక రెంటెండ్ బిల్డింగు లో ఉందని త్వరలోనే రూ కోటి 20లక్షలతో నూతన బిల్డింగు ఏర్పాటు చేస్తామని అమె చెప్పారు. అర బ్బన్ హెల్త్ కేర్ సెంటరు అల్రెడి యంవినగరులో ఒకటి ఉందని మినీ హెల్త్ కేర్ సెంటరులో ఐదు బెడ్స్ మాత్రమే ఉంటాయని చిన్న చిన్న రోగాలకు షుగర్ బిపి ఫీవర్ వంటి ప్రాబ్లమ్స్ కిఈ అర్బన్ హెల్త్ సెంటరు ఉపయోగపడుతుందని అమె చెప్పారు. పట్టణ ప్రలందరూ ఈ హెల్త్ కేర్ సెంటర్లను ఉపయోగించుకోవాలని ఏదైన మేజరు ప్రాబ్లమ్స్ ఉంటే అళ్లగడ్డ పట్టణంలోని హస్పటల్‌కి రావాలని చిన్న చిన్న ప్రాబ్లమ్స్ అన్నింటిని ఇక్కడే వైద్యాదికారుందరూ ఉండి చూసుకుంటారని చెప్పారు. అళ్లగడ్డ హైవే కావడముతో యాక్సిడెంట్లు జరుగుతుంటాయి కనుక ఎక్కడ ఉన్న నంద్యాలకు తీసుకెళ్లాలంటే చాలా ఇబ్బందిగా ఉంది కనుక అళ్లగడ్డం పట్టణంలోనే అన్ని సౌకర్యాలతో వంద పడకల హస్పటల్‌ను రెండు సంవత్సరాల్లో నిరి ్మంచి చూపిస్తానని అమె చెప్పారు. అళ్లగడ్డ పట్టణంలో గతకొద్ది రోజుల కిందట అతిసారా వ్యాదితో కొంత మంది ఇబ్బంది పడుతున్నప్పుడు అళ్లగడ్డ వైద్యాదికారులందరూ అశా వర్కర్లు రాత్రి పగలు వాళ్లందరికి అందుబాటులో ఉంటూ సేవలందించినందుకు ప్రతి ఒక్కరికి పేరు పేరునా దన్యవాదాలు తెలిపారు.



# మండల స్థాయి అధికారులతో సబ్ కలెక్టర్ సమావేశం..



**కోసిగి, సెప్టెంబరు 26, ప్రభాతవార్త**
ఆదోని డివిజన్ సబ్ కలెక్టర్ మౌర్య భరత్వాజా గురువారం కోసిగిలో మండల స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు.. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో సబ్ కలెక్టర్ భరత్వాజా వివిధ శాఖలకు సంబందించినఅధికారులతో ప్రత్యేకంగా చర్చించారు.. శాఖలలో సమస్యలపై అడిగి తెలుసుకున్నారు.. ఏయే శాఖల్లో ప్రగతి సరిగా లేదో అడిగి తెలుసుకు నా ్నరు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను గురించి ప్రజల మధ్యకు తీసుకెళ్లి అవి అమలు అయ్యేలాచూడాలనా ్నరు.. ముఖ్యంగా రెవిన్యూ పరమైన సమస్యలు ఉంటే వాటిపై ప్రత్యేకంగా దృష్టి సారించి సమన్వయంతో వాటినిపరిష్కారించేందుకు తమ వంతు కృషి చేయాల్సి ఉంటుందని తెలిపారు.. మండలంలో ఉండే అన్ని ప్రభుత్వ శాఖల్లో ఏవైనా లోపాలుఉంటే వెంటనే సరిచేసుకుని జాగ్రత్తగా విధులను నిర్వర్తించాలని సూచించారు.. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ నిత్యానందరాజు, ఎంపీడీవో రాజేంద్రప్రసాద్‌లతో పాటు వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు..

## వెల్దుర్తిలో అదృశ్యమైన 6వ తరగతి విద్యార్థి



**వెల్దుర్తి, సెప్టెంబర్26, ప్రభాతవార్త :** వెల్దుర్తి పట్టణంలోని హరిజనవాడలో నివాసముంటున్న నాయకంటి రామక్రిష్ణ, గంగావతిల కుమారుడు నాయకంటి ముఖేష్ బుధవారం సాయంత్రం నుంచి కనపడడం లేదని తల్లితండ్రులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ కుమారుడు పోలీస్‌స్టేషన్ ఎదుట ఉన్న వికలాంగుల పాఠశాలలో 6వ తరగతి చదువుతున్నాడని మతిస్థిమిత ం సరిగా లేదని తెలిపారు. అయితే నిన్నటి దినం పాఠశాల వదల గానే పుస్తకాలు ఇంట్లో పెట్టి వెళ్లిపోయాడన్నారు. రాత్రి వరకుచూసిన అతను రాలేదని, తమ బంధువుల వద్ద, చాలా చోట్ల వెతికామని, ఫోన్‌లు చేశామని అయినను ఆచూకి దొరకలేదని ఆవేదన చెందారు. ఇదే విషయాన్ని వెల్దుర్తి పోలీస్‌స్టేషన్‌లో పోలీసులకు గురువారం వ్రాత పూర్వకంగా ఫిర్యాదు చేశామన్నారు.

## వైద్యసిబ్బందిపై చర్యలు తీసుకోవాలి



**కొత్తపల్లి, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన కొత్తపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి ఈనెల 21న డెలివరీ కోసం వెళ్లిన చెంచు గిరిజన గర్భిణి మహిళ పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన వైద్యసిబ్బందిపై చర్యలు తీసుకోవాలని సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు ఏ రాజశేఖర్, మండల కార్యదర్శి ఎం స్వాములు డిమాండ్ చేశారు. కొత్తపల్లి మండల కేంద్రంలోని చెంచుగూడెంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు ఏ రాజశేఖర్, మండల కార్యదర్శి స్వాములు, ఏపీ రైతు సంఘం జిల్లా నాయకులు వీరన్నలు పర్యటించి గిరిజనుల సమస్యలు తెలుసుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కొత్తపల్లి చెంచుగూడెంలోని ఈరమ్మ అనే గిరిజన గర్భిణి మహిళా ఈనెల 21న కొత్తపల్లి మండల కేంద్రం లోని ప్రభుత్వ ఆసుపత్రికి ప్రసవం కోసం వెళ్లితే అక్కడి వైద్యసిబ్బంది ఆమెకు డెలివరీ చేయకుండా ఆత్మకూరుకు పొమ్మన్నారు. అప్పటికే పురిటి నొప్పులతో బాధపడుతున్న గిరిజన మహిళను ఆసుపత్రిలో చేర్చుకోకపోవడం వల్ల ఆసుపత్రి మెట్ల వద్దనే డెలివరీ కావడం జరిగింది. ఆ గిరిజన మహిళా బంధువులు ఆసుపత్రి సిబ్బందితో ఎంతమొరపెట్టుకున్నా ఆసుపత్రి సిబ్బంది కనీసం బెడ్‌కూడ ఇవ్వలేదు. గిరిజనులు ఆమె ఇంటికి తల్లిబిడ్డను తీసుకువచ్చిన తరువాత వైద్యసిబ్బంది మళ్లీ ఆమె ఇంటికి వచ్చి తిరిగి ఆసుపత్రికి తీసుకుపోయి వైద్యసేవలు అందించడం జరిగింది. గిరిజనుల పట్ల నిర్లక్ష్యం వహించడం తగదని ఇలాంటి వారిపట్ల సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని ప్రజలకు వైద్యసేవలు సక్రమంగా అందించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సిపిఎం పార్టీగా ఆందోళన చేయాల్సి వస్తుందని హెచ్చరించారు.

## ఉత్తమ పనితీరుకు బహుమతి

**పత్తికొండ, సెప్టెంబరు 26, ప్రభాతవార్త**

గత నెల 14వ తేదీన పత్తికొండ మండలం హోసూరు గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకుడు వాకిటి శ్రీనివాసులు హత్య కేసులో ముద్దాయిలను పట్టించుటలో ఉత్తమ పనితీరు కనబరిచిన పత్తికొండ స్పెషల్ బ్రాంచ్ కానిస్టేబుల్ వై వీరేంద్రకు జిల్లా ఎస్పీ బిందుమాదవ్ నగదు బహుమతితో పాటు ప్రశంసపత్రాన్ని గురువారం కర్నూలులోని వ్యాస్ ఆడిటోరియంలో జరిగిన నేరనియంత్రణ సమావేశంలో అందచేశారు.

## వరదబాధితులకు కర్నూలు జిల్లాలోని అంగన్‌వాడీల విరాళం

**వెల్దుర్తి, సెప్టెంబర్26, ప్రభాతవార్త :** వరద బాధితులకు కర్నూలు జిల్లా అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ సిఐటియు, ఏఐటియుసి యూనియన్లు తమ విరాళాన్ని ప్రకటించారు. ఇదే విషయమై జిల్లా కేంద్రమైన కర్నూలులోని స్త్రీ శిశుసంక్షేమశాఖ పిడి కార్యాలయంలోని నోడ్ ఆఫీసర్ పద్మినికి గురువారం ఏపి అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జె.లలిత, ఏఐటియుసి మునెప్ప సిఐటియు నాయకులు రాధాక్రిష్ణతో కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా జె.లలిత మాట్లాడుతూ ఒక్కో సెంటర్ నుంచి రూ.100లాగా అంగన్‌వాడీ వర్కర్స్‌నుంచి ఒక్కొక్కరి వద్ద రూ.60, హెల్పర్స్ నుంచి రూ.40రుపాయలను సిఎం రిలీఫ్ ఫండ్‌కు జమ చేయాలని ఆమె కోరారు.

## ఘనంగా చిట్యాల ఐలమ్మ జయంతి

**పత్తికొండ, సెప్టెంబరు 26, ప్రభాతవార్త**

రజక జాతి ముద్దుబిడ్డ చిట్యాల ఐలమ్మ 129వ జయంతి గురువారం పట్టణంలోని రజక వీధి నందు రజక సంఘం అధ్యక్షులు సి నారాయణ(నారి) ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా చిట్యాల ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు సిసి రంగన్న, రజక సాధికారత అసెంబ్లీ కన్వీనర్ సి ఉల్లెప్పలు మాట్లాడుతూ 1919లో వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కిష్టాపూర్ గ్రామంలో ఓరుగంటి గ్రామంలో మల్లమ్మ, సాయిలకు నాల్గవ సంతానం ఐలమ్మ అని పాలకుర్తికి చెందిన చిట్యాల నరసయ్యతో ఐలమ్మకు బాల్య వివాహం అయిందని చాకలి కులవృత్తికి వీరికి జీవనాధారమని 1940లో రజకార్ల అరాచకాలపై ఎదురుతిరిగి పోరాటం జరిపిందన్నారు. రైతాంగ సాయుధ పోరాటంలో ఐలమ్మ ఓ నిప్పు కనిక అని వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన యోధురాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు బాలరంగస్వామి, లచ్చప్ప, మల్లికార్జున, రజక మహిళలు పాల్గొన్నారు.

## వరద బాధితులకు చిట్టి చేతులతో పెద్దసహాయం..

**ఆదోని, సెప్టెంబరు 26, ప్రభాతవార్త**

విజయవాడ వరద బాధితుల సహాయార్థం మండల పరిధిలోని పెద్దహరివాణం గ్రామంలో విజేత టాలెంట్ ఇంగ్లీష్ మీడియం ప్రైమరీ పాఠశాల విద్యార్థులు, సిబ్బంది సహకారంతో రూ.5వేల నిధులు సేకరించారని పాఠశాల కరస్పాండెంట్ హెచ్ శ్రావణి, ప్రధానోపాధ్యాయులు రవిలు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరద బాధితుల గురించి క్లాస్ రూంలో విద్యార్థులకు చెప్పడంతో కొందరు చిన్నారులు అందించిన వరద సహాయం గొప్పదన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గాయత్రీ, రమాదేవి, ఉమాదేవి, గాదిలింగమ్మ, మల్లమ్మ, పరమేష్, రంగస్వామి, కలింగ, హులిగప్ప, శరనబసవ, విద్యార్థులు పాల్గొన్నారు.

## బాధితులకు కిట్ల పంపిణీలో జిల్లా రెడ్‌క్రాస్‌సొసైటీ

**వెల్దుర్తి, సెప్టెంబర్26, ప్రభాతవార్త**

జిల్లారెడ్‌క్రాస్ సొసైటీ ఛైర్మెన్, ట్రెజరర్‌లు వర్షానికి కూలిన ఇళ్ల బాధితులకు గురువారం నిత్యవసరవస్తువులు, కిట్లను పంపిణీ చేశారు. వెల్దుర్తి మండలంలోని వెల్దుర్తి, అల్లుగుండు గ్రామాల్లో నివాసముంటున్న ఇబ్రహీం, మహబూబ్‌బాషలకు చెందిన మట్టిమిద్దెలు ఇటీవల కురిసిన వర్షాలకు కూలిపోయాయి. ఈ విషయాన్ని హెల్పింగ్‌హ్యాండ్స్ సొసైటీ వెల్దుర్తి అధ్యక్షులు, రెడ్‌క్రాస్ సొసైటీ లైఫ్‌మెంబర్ వి.యం.హరిసింహనాయుడు కర్నూలు జిల్లా రెడ్‌క్రాస్‌సొసైటీ ట్రెజరర్ డాక్టర్. రఘునాథరెడ్డికి సమాచారం ఇచ్చారు. అతను జిల్లా రెడ్‌క్రాస్‌సొసైటీ ఛైర్మెన్ డాక్టర్.కె.జి.గోవిందరెడ్డి దృష్టికి తీసుకెళ్లగా స్పందించిన జిల్లా ఛైర్మెన్ బాధితులకు నిత్యవసరవస్తువులు, వంటసామాగ్రి కిట్లను అందజేయాలని ఆదేశించారు. దీంతో జిల్లారెడ్‌క్రాస్ సొసైటీ ట్రెజరర్ రఘునాథరెడ్డి , మాజీ ఛైర్మెన్ శ్రీనివాసులు, హెల్పింగ్‌హ్యాండ్స్ అధ్యక్షులు హరిసింహనాయుడుతో కలిసి జిల్లా కేంద్రమైన కర్నూలులోని రెడ్‌క్రాస్‌సొసైటీ భవనం ఆవరణలో బాధితులకు నిత్యవసరవస్తువులు, వంటసామాగ్రి కిట్లను అందించారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సొసైటీ మెడికల్ ఆఫీసర్ డా.రామచంద్రరావు, డిఎఫ్ఓ రమేష్, సొసైటీ సభ్యులు రామానాయుడు, బాధితులు మహబూబ్‌బాష, ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీలకు పెండేకల్ ఆర్ఎస్ పాఠశాల విద్యార్థులు ఎంపిక

**తుగ్గలి, సెప్టెంబరు 26, ప్రభాతవార్త :** రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీలకు మండల పరిధిలోని పెండేకల్ ఆర్ఎస్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాజేష్, దీపికలు ఎంపికైనట్లు ఆ పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు పాండురంగరాజు తెలిపారు. ఈ నెల 21వ తేదీన కర్నూలులో జరిగిన ఏజిఎఫ్ సెలక్షన్స్‌లో అండర్-17 ఫుట్‌బాల్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారన్నారు. నేటి నుండి వినుకొండలో జరుగుతున్న రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీలలో కర్నూలు జిల్లా తరుపున ఎంపికైన తమ విద్యార్థులు ప్రాతినిధ్యం వహిస్తున్నారన్నారు. రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థుల పట్ల ప్రధానోపాధ్యాయుడు కె నరేంద్ర ప్రసాద్, విద్యాకమిటీ ఛైర్మన్ అమీనాబేగంతో పాటు ఆ పాఠశాల ఉపాధ్యాయుల బృందం, గ్రామపెద్దలు హర్షం వ్యక్తం చేశారు.

## అంబేద్కర్ నగర్, సంతోష్‌నగర్‌లలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం



**కర్నూలు హాస్పిటల్, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త:** కర్నూలు నగరంలోని కోడుమూరు నియోజకవర్గంలోని అంబేద్కర్ నగర్, సంతోష్‌నగర్, కొండారెడ్డి నగర్ స్టాటాన్‌పురం మమతా నగర్‌లలో కూటమి ప్రభుత్వం చేపట్టిన ఇది మంచి ప్రభుత ్వ కార్యక్రమంలో పాల్గొన్న పాలకవీటి విజయ్‌కుమార్ టిడిపి బిసిసెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మరియు యూనిట్ ఇంచార్జీ వై రామేశ్వర్‌రెడ్డి, క్లస్టర్ 6 ఇంచార్జీ 38,39,40 వార్డుల సచివాలయాల సెక్రెటరీ హరితారెడ్డి, మహమ్మద్ వలి, రుక్మిణి, చరణ్‌పాల్, ఆదిలక్ష్మి, బూత్ ఇంచార్జీ ఈశ్వర్‌రెడ్డి, సుంకులమ్మ ప్రతి ఇంటింటికి తిరిగి 100 రోజుల్లో కూటమి ప్రభుత్వం చేసిన ప్రభుత్వ పథకాలను వివరిస్తు ప్రతి ఇంటికి ఇది మంచి ప్రభుత్వం స్టిక్కర్లను అంటించడం జరిగింది.

## ఎల్లార్తి గ్రామ అభివృద్ధే తమ లక్ష్యం

**- సర్పంచ్ కురవ చాముండేశ్వరి**

**హోళగుంద, సెప్టెంబర్26, ప్రభాతవార్త:** ఎల్లార్తి గ్రామ అభివృద్ధే తమ లక్ష్యమని గ్రామ సర్పంచ్ కురవ చాముండేశ్వరి అన్నారు. ఈ సందర్భంగా షేక్షావలి, షాషావలి ఉరుసును పురస్కరించుకుని గ్రామంలో పారిశుద్ధ్య పనులు చేపట్టారు. బస్టాండ్ నుంచి దర్గా వరకు డ్రైనేజీ కాలువలను శుభ్రం చేయించి బ్లీచింగ్ పౌడర్ చల్లించారు. దర్గాకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూస్తామన్నారు. ఉరుసు సందర్భంగా అన్ని ఏర్పాటు పూర్తి చేయనున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో యువనేత దర్గాప్ప, ఎస్.కె.గిరి, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రేపు షిరిడి సాయిబాబా 189వ జన్మదిన వేడుకలు

**బనగానపల్లె, సెప్టెంబర్26, ప్రభాతవార్త:** పట్టణ శివార్లలోని యాగంటిపల్లె రోడ్డులో ఉన్న పూజ్య గురుదేవులు అంబుల సాంబశివరావు గారి ఆశీస్సులతో 124 అడుగుల సద్గురు సాయి విగ్రహం ప్రాణ ప్రతిష్ఠ చేయబడ్డ సద్గురు సాయి ఆశ్రమంలో ఈనెల 28వ తేది శనివారం షిరిడి సాయిబాబా 189వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించనున్నట్లు ఆశ్రమ కమిటీ వారు గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారు మాట్లాడుతూ 28వ తేది ఉదయం 5.15గంటలకు కాగడ హారతితో మొదలై సుప్రభాతం, పాలాభిషేకం, మహిళలు, దంపతులతో సామూహిక సాయి సత్యవ్రతాలు, మధ్యాహ్న హారతి, మధ్యాహ్నం 1గంటకు ఆశ్రమంలో సాయిబాబా ఊరేగింపు, 3గంటలకు సాయిగురు వులచే సత్సంగ ప్రసంగాలు, 5.30గంటలకు సాయిబాబా వారి జన్మదిన వేడుకలు, కేక్‌కటింగ్ కార్యక్రమాలు, సాయంత్రం దూప హారతి, రాత్రి 9గంటలకు శేజ్ హారతి, 10గంటలకు పవలింపు సేవ కార్య క్రమాలు, 28వతేది సాయంత్రం 6గంటల నుండి 29వ తేది 6గంటల వరకు ఓంసాయి శ్రీసాయి జయ జయ సాయి అఖండ సాయినామ సంకీర్తన కలదని వారు తెలిపారు. అనంతరం మహా మంగళహారతితో సాయిబాబా జన్మదిన వేడుకలు ముగుస్తాయన్నారు. కావునా ప్రజలు, భక్తులు పాల్గొని సాయిబాబా కృపకు పాత్రులు కావాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు.

## బ్యాటరీల అపహరణ - కేసు నమోదు

**బనగానపల్లె, సెప్టెంబర్26, ప్రభాతవార్త:** మండలంలోని నందివర్గం పోలీస్‌స్టేషన్ పరిధి పలుకూరు గ్రామంలో ఆటో, ట్రాక్టర్‌లో ఉన్న బ్యాటరీలు చోరికి గురైనట్లు ఎస్ఐ బి.టి.వెంకటసుబ్బయ్య తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల మేరకు పలుకూరు గ్రామంలో గల పెట్రోల్ బంకు వద్ద ఈనెల 24వ తేది రాత్రి అదే గ్రామానికి చెందిన మూలగౌని సురేష్ గౌడ్‌కు చెందిన ఆటోలో ఉన్న బ్యాటరీని మరియు ఆటో పక్కన ట్రాక్టర్‌లో ఉన్న బ్యాటరీని గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించుకుపోయినారని వాటి విలువ సుమారు రూ.16వేలు ఉంటుందని సురేష్ గౌడ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ బి.టి.వెంకటసుబ్బయ్య తెలిపారు.

## జాతీయ కౌమారుల ఆరోగ్య కార్యక్రమం



**కర్నూలు హాస్పిటల్, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త:** జాతీయ కౌమారుల ఆరోగ్యకార్యక్రమాన్ని కెజిబివి స్కూల్ లక్ష్మీపురం నందు నిర్వహించారు. ప్రతినెల 4వ గురువారం కౌమారుల ఆరోగ్య దినోత్సవం నిర్వహించి ఒక్కొక్క అంశం గురించి అవగాహన కలిప్తున్నట్లు తెలిపారు. ఈనెల అంశం మంచి స్పర్శ, చెడు స్పర్శ గురించి విద్యార్థినిలకు అవగాహన కల్పించినట్లు తెలిపారు. ముఖ్యంగా భుజనం తట్టడం, తలమీద ఆశీర్వదించడం, కరచాలనం చేయడం వంటివి మంచి స్పర్శలని అలా కాకుండా ఛాతి, పేదాలు, మేడ నడుము, నడుం కిందిభాగం తాకడం వంటివి చెడు స్పర్శలని తెలిపారు. డిప్యూటి డెమో చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ చెడు స్పర్శకు సంబందించి ఏవరైనా తాకినప్పుడు విద్యార్థినిలు వెంటనే ప్రతిఘటించి వారి నుంచి దూరంగా వెళ్లి కుటుంబ పెద్దలకు లేదా ఉపాధ్యాయురాలి దృష్టికి తీసుకెళ్లాలని తెలిపారు. మహిళా పోలీస్ పద్మావతమ్మ మాట్లాడుతూ బాలికలపై లైంగికవేదిపుల అడ్డుకోవడం కొరకు "ఫోక్సో చట్టం రూపొందించిందని పేర్కొన్నార. కార్యక్రమంలో కెజిబివి కళాశాల ప్రిన్సిపాల్ ఉమాదేవి, ఆరోగ్యకార్యకర్త పద్మావతమ్మ, ఆశాకార్యకర్త మాదవి తదితరులు పాల్గొన్నారు.

## పిడియస్‌యూ 50 వసంతోత్సవాల సభను విజయవంతం చేయండి

**కర్నూలు విద్య, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త:** పిడిఎస్‌యు 1974లో అవిర్భవించి ఇప్పటికి 50 ఏళ్లు అయిందని దీనిని పురస్కరించుకొని జాతీయ కమిటీ పిలుపు మేరకు ఈనెల 30 హైదరాబాద్‌లో ఉస్మానియా యూనివర్శిటి నందు ఠాగూర్ అడిటోరియంలో జరుగుతుందని పిడిఎస్‌యూ జిల్లా నాయకులు రాజేష్ తెలిపారు. అనంతరం రాయలసీమ యూనివరి ్శటి నందు ఈసభను జయప్రదం కొరకు సంఘం యొక్క లోగోను రాయలసీమ యూనివర్శిటి వైస్ ఛాన్సులర్ ఎన్‌డికె నాయక్ చేతుల మీదుగా అవిష్కరించారు. కార్యక్రమంలో పిడిఎస్‌యు నగర నాయకులు రాజు, శ్రీను, అఖిల్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ తీగల సమస్యను పరిష్కరించండి

**హోళగుంద, సెప్టెంబర్26, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన హోళగుందలోని బుడగజంగాల కాలనీలో విద్యుత్ తీగల సమస్యను పరిష్కరించాలని బుడగజంగాల నాయకులు రామాంజనేయులు, లక్ష్మన్నలు కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్ సబ్‌స్టేషన్ పక్కనే ఉన్న బుడగజంగాల కాలనీలో చేయి ఎత్తే ఎత్తులో విద్యుత్ తీగలు ఉన్నాయి. విదు ్యత్ తీగలు తగిలి ప్రాణ నష్టం జరిగితే బాధ్యులు ఎవరిని వారు ప్రశ్నించారు. ఈ కాలనీలో దాదాపుగా 100 కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయని రాత్రి వేళల్లో పెద్దలు, పిల్లలకు గాని విద్యుత్ తీగలు తగిలితే పరిస్థితి ఏమని వారు ప్రశ్నించారు. ఈ కాలనీలో ఉన్న హై ఓల్టేజి 11కెవి విద్యుత్ తీగల వల్ల కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నరన్నారు. కాలనీవాసుల కోసం పెద్ద స్తంభాలు ఏర్పాటు చేసి తమ సమస్యలను పరిష్కరించాలని విద్యుత్ సబ్‌స్టేషన్‌ను చుట్టుముట్టారు. విద్యుత్ అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్న తమ గోడును పట్టించుకునే నాధుడే లేరని వారు వాపోయారు. బుధవారం ఉదయం 8.30గంటలకు హై ఓల్టేజితో ఒక్కసారిగా భారీ శబ్దంతో పేలి మంటలు చేలరేగాయని కాలనీలో చిన్నపిల్లలు, పెద్దవాళ్లు ఆ శబ్దంతో పరుగులు తీశారన్నారు. గుడిసెల పై నిప్పులు పడితే దీనికి ఎవరు బాధ్యులని వారన్నారు. దీని పై ఇప్పటికైనా సంబంధిత విద్యుత్ ఏఈ దృష్టిసారించి తమ సమస్యను పరిష్కరించాలని లేనియెడల విద్యుత్ సబ్‌స్టేషన్ ముందు ధర్నా చేపడతామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి కబడ్డీ పోటీలకు విద్యార్థి ఎంపిక

**ఆదోని, సెప్టెంబరు 26, ప్రభాతవార్త**

జిల్లాస్థాయి కబడ్డీ పోటీలకు అలసందగుత్తి జడ్‌పిహెచ్‌ఎస్ విద్యార్థి బి వెంకటేశ్వరమ్మ ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గిరిజాదేవి తెలిపారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆద్వర్యంలో సెప్టెంబరు 24,25వ తేదీల్లో ఆదోని మున్సిపల్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీలు మరియు ఎంపికలలో అలసందగుత్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని వెంకటేశ్వరమ్మ అండర్-14జిల్లాస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైందన్నారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థి వెంకటేశ్వరమ్మను గురువారం పాఠశాల హెచ్‌ఎం, ఉపాధ్యాయులు అభినందించి కొనియాడారు. పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయుడు లేకపోయినా ప్రత్యేక శ్రద్ధ, చొరవ చూపించి విద్యార్థులను క్రీడా పోటీలలో పాల్గొనేందుకు కృషి చేసిన డ్రాయింగ్ ఉపాధ్యాయుడు కీరాను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగప్రసాద్, శిరీష, మౌలాలి, శశికాంత్, అమీనాబీ, జ్ఞానోదయ నాయక్, జానకి, అంజినమ్మ, పెద్దయ్య, సుజాత, రాధ, సాజిదా సుష్మ తదితరులు పాల్గొన్నారు.

## పంటలు నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి




**ఆత్మకూరు, సెప్టెంబర్26, ప్రభాతవార్త:** భారీ వర్షాల వలన పంటలు వేసి నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎ.రాజశేఖర్, మండల కార్యదర్శి వీరన్న, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదరి ్శ సుధాకర్, పండ్ల తోటల సంఘం అధ్యక్షులు మహెబుబ్‌బాషాలు అన్నారు. గురువారం పట్టణంలోని తహీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించి తహశీల్దార్ రత్నరాధికకు పంట నష్టపరిహారం ఇవ్వాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే రైతులను అన్ని విదాల ఆదుకుంటామని అన్నదాత సుఖీభవ పేరుతో రైతులకు పెట్టుబడి సహాయం రూ.20వేలు ఇస్తామని వాగ్దానం చేశారన్నారు. అధికారంలోకి వచ్చాక వాటిని అమలు చేయడం లేదన్నారు. పంటలు వేసి రైతులు తీవ్రంగా నష్టపోయారని ఎకరాకు రూ.30వేలు నష్టపరిహారం ఇవ్వాలన్నారు. అన్నదాత సుఖీభవ పెట్టుబడి సహయం వెంటనే అందించాలని డిమాండ్ చేశారు. కౌలు రైతులందరికి గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎపి రైతు సంఘం నాయకులు పాల శివుడు, అంబయ్య, రామసుబ్బయ్య, నాగన్న, దర్గయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు నరసింహనాయక్ , రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మీర్జాపురం గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం



**కొలిమిగుండ్ల, సెప్టెంబర్26, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల పరిధిలోని మీర్జాపురం గ్రామంలో గురువారం గ్రామ టీడీపీ నాయకులు వేణుగోపాల్ యాదవ్ ఆధ్వర్యంలో ఇది మంచి ప్రభుత్వం కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఇంటింటికి తిరిగి టీడీపీ ప్రభుత్వం ఏర్పడి వందరోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రజలకు చేసిన పలు అభివృద్ధి కార్యక్రమాలు, అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో గొల్ల వెంకటేష్ యాదవ్, నారాయణ యాదవ్, సుబ్బశేఖర్ యాదవ్, గొల్ల పెద్ద కృష్ణుడు, గొల్ల చిన్న కృష్ణుడు, లక్ష్మిదేవి, పిక్కిలి శ్రీనివాసులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సమయవేళలకు బస్సు సర్వీసులను నడపాలి

**- ఆర్టీసీ డిపో ఎదుట ధర్నా చేపట్టిన విద్యార్థులు, పీడీఎస్ఓ నాయకులు**

**ఆదోనిలీగల్, సెప్టెంబర్26, ప్రభాతవార్త;**

విద్యార్థుల పాఠశాలలు, కళాశాల సమయ వేళలకు బస్సులను నడపాలని పీడీఎస్ఓ డివిజన్ కార్యదర్శి శివ డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం విద్యార్థులతో కలిసి డిపో ముందు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదోని నుంచి పత్తికొండకు వెళ్లే బస్సు, అలాగే ఆదోని నుంచి దొడ్డనగేరి ఆయా గ్రామాలకు వెళ్లాల్సిన బస్సు విద్యార్థులకు సరైన సమయానికి రాక విద్యార్థులు చదువులకు దరమవుతున్నారన్నారు. సమయానికి బస్సు సౌకర్యం లేకపోవడంతో విద్యార్థులు తరగతులను కోల్పోవాల్సి వస్తుందన్నారు. గతంలో పలుమార్లు ఆర్టీసీ అధికారులకు సమస్యను విన్నవించినా పట్టించుకోలేదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి విద్యార్థుల పాఠశాలలు, కళాశాలల సమయవేళలకు బస్సు సర్వీసులను నడపాలని ఆయన కోరారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలకు పూనుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్ఓ డివిజన్ నాయకులు రాజు, కేశవ, గోవిందు, తిరుమల, గౌస్, బాషా, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిప్రమాద కుటుంబాన్ని తక్షణమే ఆదుకోవాలి..!

**:- చేయూతనందించిన ప్రజాసంఘాల నాయకులు**

**పెద్దకడుబూరు, సెప్టెంబరు 26, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన పెద్దకడుబూరు గ్రామానికి చెందిన మంచోది శాంతిరాజు గుడిసె అగ్నిప్రమాదంలో పూర్తిగా కాలిపోయిందని మండల రెవెన్యూ అధికారులు శాంతిరాజు కుటుంబాన్ని తక్షణమే ఆదుకోవాలని జైభీమ్ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు చిక్కం జానయ్య, కార్యదర్శి రవి, సిపిఎం నాయకులు తిక్కన్న, పరమేష్, టిడిపి నాయకులు కోడిగుడ్ల ఏసేపులు అన్నారు. గురువారం అగ్నిప్రమాద కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి చేయూతనందించారు. జైభీమ్ ఎమ్మార్పీఎస్ తరుపున నిత్యావసర సరుకులు అందించారు. సిపిఎం మండల నాయకులు రూ.2500లు నగదు, నిత్యావసర సరుకులు అలాగే ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు మేనేజర్ రంగప్ప, బ్యాంక్ సిబ్బంది 25కేజిల బియ్యం, నిత్యావసర సరుకులు అందచేశారు. పాస్టర్ మనోహర్‌బాబు ఆద్వర్యంలో గ్రామానికి చెందిన కురువ నరసింహులు రూ.5వేలు నగదును అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాంతిరాజు కుటుంబానికి తక్షణమే ప్రభుత్వం తరుపున రావాల్సిన అన్నింటిని రెవెన్యూ అధికారులు అందించి అండగా నిలవాలన్నారు. అగ్నిప్రమాదంలో కాలిపోయిన ఇంటిపట్టాలు, రేషన్, ఆధార్ కార్డులు, సర్టిఫికేట్లు తదితర వాటిని అందించాలన్నారు. ఉచితంగా ఇల్లును మంజూరు చేయాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు.

## వైసిపి నేతలు రూ.50వేలు ఆర్థిక సహాయం..

**- అగ్నిప్రమాద కుటుంబానికి అన్నివిధాలుగా అండగా ఉంటామని భరోసా**



**పెద్దకడుబూరు, సెప్టెంబరు 26, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన పెద్దకడుబూరులో బుధవారం స్థానిక ఎస్‌సి కాలనీ నందు మంచోది శాంతిరాజు గుడిసె ప్రమాదవశాత్తు పూర్తిగా కాలిపోయింది. సమాచారం తెలుసుకున్న మండల వైసిపి నేతలు గురువారం సంఘటన స్థలాన్ని పరిశీలించి ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి, యువనేత ప్రదీప్‌రెడ్డిల తరుపున రూ.25వేల నగదును వైసిపి మండల కన్వీనర్ రామ్మోహన్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డిలు బాధిత కుటుంబానికి అందచేశారు. అలాగే రామలింగారెడ్డి, రవిచంద్రరెడ్డి, శివరామిరెడ్డిలు రూ.15వేలు ఆర్థిక సహాయం అందించారు. మండల వైసిపి నేతల తరుపున రూ.10వేలు విలువ చేసే నిత్యావసర వస్తువులను అందచేశారు. మొత్తం రూ.50వేలను భాదిత కుటుంబానికి అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అగ్నిప్రమాదంలో శాంతిరాజు గుడిసె పూర్తిగా కాలిపోవడం బాధాకరమని బాధిత కుటుంబానికి వైసిపి పార్టీ అన్నివిధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రామాంజనేయులు, విజయేంద్రరెడ్డి, ముక్కరన్న, అర్లప్ప, సుందరం, ప్రసాద్, యేసన్న తదితరులు పాల్గొన్నారు.

## కొలిమిగుండ్లలో గ్రామసభ

**కొలిమిగుండ్ల, సెప్టెంబర్26, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల కేంద్రంలో గురువారం శివాలయంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సభ ఉపసర్పంచ్ పెద్ద నాగయ్య ఆధ్వర్యంలో మరియు మండల అధికారులు, గ్రామ టీడీపీ నాయకులు నిర్వహించారు. ఈ సమావేశంలో గ్రామానికి సంబంధించిన వివిధ సమస్యలను తీర్మానించి ఆమోదించడం జరిగినది. మండల అధికారులు, టీడీపీ మండల ప్రచార కార్యదర్శి శివరామిరెడ్డి, గ్రామ టీడీపీ నాయకులు తెలికి నాగేశ్వరరెడ్డి, గూడురు నాగేశ్వరరెడ్డి, రామచంద్రారెడ్డి, ఉలువల నరసింహుడు, నిమ్మకాయల దస్తగిరి, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

**- హెచ్ఎం గోపినాథ్**



**హోళగుంద, సెప్టెంబర్26, ప్రభాతవార్త:** విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని నేతాజీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ హెచ్ఎం గోపినాథ్ అన్నారు. ఆలూరులో జరిగిన తాలుకా స్థాయి స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అండర్-14 విభాగంలో నేతాజీ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌కు చెందిన విద్యార్థులు ప్రతిభ కనబరిచారని స్కూల్ కరస్పాండెంట్ మల్లికార్జున, హెచ్ఎం గోపినాథ్‌లు తెలిపారు. ఈ సందర భంగా వారు మాట్లాడుతూ కబడ్డీ బాలికల విభాగంలో ఎం.అపూర్వ జిల్లాస్థాయి పోటీలకు అలాగే కబడ్డీ బాలుర విభాగంలో హరికృష్ణ, కె.భరత్ కుమార్ అనే విద్యార్థులు జిల్లాస్థాయి పోటీలకు ఎంపికయ్యారన్నారు. అలాగే టి.రాజాసాహెబ్ డిస్క్ త్రో విభాగంలో ఎంపికయ్యారని వారు తెలిపారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో మంచి ప్రతిభ కనబరచాలని, జిల్లాస్థాయికి ఎంపికైన విద్యార్థులను స్కూల్ యాజమాన్యం అభినందించారు.

## వీరమాత చాకలి ఐలమ్మ 129వ జయంతి వేడుకలు

**హోళగుంద, సెప్టెంబర్26, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన హోళగుందలో మడివాలా ముచ్చయ్య గుడి ఆవరణంలో చాకలి ఐలమ్మ చి త్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కురుకుంద చాకలి నాగరాజు మాట్లాడుతూ తొలి భూపోరాటానికి నాంది పలికిన వీరమాత చాకలి ఐలమ్మ అన్నారు. ఈమె 1995లో ఒరుగంటి మల్లమ్మ సాయిలకు నాల్గవ సంతానంగా వరంగల్ జిల్లాలోని కృష్ణాపురం గ్రామంలో జన్మించిందన్నారు. పాలకుర్తికి చెందిన చిట్యాల నరసయ్యను పెళ్లి చేసుకుని నలుగురు కుమారులు, ఒక కుమార్తెతో కులవృత్తితో కుటుంబాన్ని పోషించుకునే ఉద్దేశ్యంతో భూమిని నమ్ముకున్న ఐలమ్మ పాలకుర్తిలో మల్లంపల్లి భూస్వామి కొండలరావు దగ్గర 40 ఎకరాలను కౌలుకు తీసుకుందన్నారు. రజక కులానికి చెందిన ఐలమ్మ 80ఎకరాలు దొర భూమిని ప్రజలకు పంచారన్నారు. 10లక్షల ఎకరాల భూ పంపిణీ ఆ రోజుల్లోనే జరిగిందన్నారు. భూమి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం నిజాం హయాంలో భూస్వామిక శక్తుల దొరల పెత్తనాన్ని ఎదిరించిన ధీశాలి చాకలి ఐలమ్మ అన్నారు. రజాకార్లను తరిమికొట్టిన వీరవనిత చాకలి ఐలమ్మ అని తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి దారి చూపిన వీరమాత అన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐసీ లక్ష్మన్న, మల్లికార్జున, నాగరాజు, కరెంట్ మల్లి, యశ్వంత్, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## అర్బన్ హెల్త్ వైద్యశాఖ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంప్

**:ఎబిఎం, ఎస్పీజిపాలెంలో విష జ్వరాలపై వైద్యపరీక్షలు, మందులు పంపిణి**

**ప్రజలు ఆరోగ్య జాగ్రత్తలు పాటించండి : సచివాలయ ఏఎన్ఎం సుజాతబాయి**



**ఆత్మకూరు, సెప్టెంబర్26, ప్రభాతవార్త:**

సీజనల్ వ్యాదులపై ప్రజలకు అంటు రోగాలు, విష జ్వరాలు ప్రభలించకుండా ప్రజలు తప్పని సరిగ్గా ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలని సచివాలయ ఏఎన్ఎం సుజాతబాయి పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని 4వవార్డు పరిధిలో ఎస్పీజి, ఎబిఎం పాలెంలో ప్రభుత్వ ఎలిమెంటరి పాఠశాలలో అర్బన్ హెల్త్ వైద్యశాఖ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపును ఏర్పాటు చేశారు. విష జ్వరాలను పరీక్షలు నిర్వహించి దగ్గు, జలుబు, ఆయాసం, పలు వ్యాదులకు ఉచితంగా మందులు పంపిణి చేశారు. ఈ సందర్భంగా సచివాలయ ఏఎన్ఎం మాట్లాడుతూ అధిక వర్షాలతో ప్రజలు విష జ్వరాల భారీన పడకుండా ఆరోగ్య జాగ్రత్తలపై నిర్లక్ష్యం చేయరాదని అన్నారు. ముఖ్యంగా చల్లటి ఆహర పదార్థాలను తీసుకోవద్దని అన్నారు. వేడి పద్దార్థాలను తీసుకోవడం వలన ఆరోగ ్య జాగ్రత్తలు కాపాడుకోవచ్చని తెలిపారు. దోమకాటుకు గురికాకుండా రాత్రివేళ సమయంలో దోమతెరలు వాడుకోవాలని తెలిపారు. ఎవైన విష జ్వరాలు, అంటు వ్యాదులు సంభవిస్తే వెంటనే ఆరోగ్య శాఖ అధికారులకు తెలియజేసే విదంగా ప్రజలు ముందుకు రావాలని పిలుపు నిచ్చారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోని అంటూ వ్యాదులకు విష జ్వరాలకు దూరంగా ఉండాలని వివరించారు. ఈ కార్యక్రమంలో ల్యాబ్ టెక్నిషియన్ రవి, అంగన్‌వాడి టీచర్ అన్నలదాసు వాణి, ఆశా కార్యకర్తలు సయ్యద్ హసీన, జయమ్మ, కాలనీ ప్రజలు గోవిందుల రాజు, గోవిందుల సుందరావు, గోవిందుల ప్రకాశమ్మ, పుస్తెల సరళమ్మ, గొడుగు చెంచమ్మ, ఎబిఎంపాలెం, ఎస్పీజిపాలెం ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు సహాయం అందించే ప్రభుత్వం మన ఎన్డీయే ప్రభుత్వం

**- టిడిపి రాష్ట్ర బిసి యాదవ సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్**

**కర్నూలు హాస్పిటల్, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త:** పేదలకు సహాయం అందించే ప్రభుత్వం ఎన్డీయే ప్రభుత్వమని టిడిపి రాష్ట్ర బిసి సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ వై నాగేశ్వర్‌యాదవ్ అన్నారు. గురువారం కల్లూరు మండలం శరీన్ నగర్ పార్కు నందు ఇది మంచి ప్రభుత్వం వందరోజుల పాలన విజయవంతం కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు టిపిఆర్ఓ వెకటలక్ష్మీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాణ్యం ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డి పాల్గొని ఎన్డీయే కూటమి ప్రకటించిన సంక్షేమ పథకాలైన అవ్వతాతలకు రూ.4 వేల పెన్షన్, అన్నక్యాంటీన్‌ల అమలు, నూతన ఇసుక విధానం పాలసీ, మెగా డిఎస్సీ, ధాన్యం బకాయిల చెల్లింపులు, విజయవాడ వరదబాధితులను అద్భుతంగా ఆదుకున్న సమర్ధవంత ప్రభుత్వం, ల్యాండ్ టైటిలింగ్ రద్దు వివిధ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వారికి అవగాహన కల్పించి రాబోవు రోజుల్లో ఎన్డియే కూటమి ఇంకొన్ని సంక్షేమ పథకాలు అమలుచేస్తుందని వివరించారు. ఈసందర్భంగా 29, 30, 31 వార్డు ప్రజలు తమ సమస్యలను ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డి దృష్టికి తీసుకెళ్లగా పై అధికారులతో చర్చించి సమస్యలన్నింటిని త్వరలో పూర్తిచేస్తానని హామి ఇచ్చారు. ఈకార్యక్రమంలో డిఈఈ కృష్ణలత, పెరుగు పురుశోత్తమ్‌రెడ్డి, టిడిపి నాయకులు వార్డు ఇంచార్జీలు శైలజమ్మ, రామకృష్ణ, వీరకుమార్, చెన న్నయ్య, కార్పొరేటర్ కాసపోగు జయరాముడు, పార్వతమ్మ, భాస్కర్‌రెడ్డి, చిరంజీవి, తిరుమల, నాగమద్దిలేటి పల్లయ్యగౌడ్, సంజన్న, శ్రీనివాసులు, ఆర్‌కే తదితరులు పాల్గొన్నారు.




## ప్రజా వేదికలో గర్భిణీలకు శ్రీమంతాలు



**నందికొట్కూరు, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త:** ఇది మంచి ప్రభుత్వం ప్రజా వేదికలో ఐసిడియస్ ఆధ్వర్యంలో ఫ్యారడైజ్ ఫంక్షన్ హాలులో గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే గిత్తా జయసూర్య గర్భిణీలకు శ్రీమంతాలు, చిన్నారులకు అన్న ప్రాశం చేసి ఆశీర్వాధించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు గర్భిణీలు, బాలింతలు అంగన్వాడీ కేంద్రాలలో ఇచ్చే పౌష్టికాహారం తప్పని సరిగా తీసుకొని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి, కమీషనర్ బేబి, ఐసిడియస్ సి.డి.పి.ఓ. కోటేశ్వరి, సూపర్‌వైజర్ ఆశీర్వాదమ్మ, మెప్మా సిబ్బంది, సచివాలయం సిబ్బంది, గర్భిణీలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## డ్రైవర్లకు అవగాహనా సదస్సు

**నందికొట్కూరుటౌన్, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త :**



మండలంలోని బ్రాహ్మణకొట్కూరు గ్రామంలో గురువారం ఎస్ఐ తిరుపాలు అధ్యక్షతన అత్మకూరు మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ ఎఎస్ఎన్.రెడ్డి, నేషనల్ హైవేస్ అథారిటీ అఫ్ ఇండియా ఇండిపెండెంట్ ఇంజనీర్ శ్రీనివాసులు రోడ్ సేఫ్టీ కార్యక్రమంలో భాగంగా డ్రైవర్లకు అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డ్రైవర్లు మద్యం సేవించి వాహనాలు నడుపరాదని, అతివేగంతో వాహనాలు నడుపరాదని, పరిమితికి మించి ప్రయాణికులను వాహనాల్లో ఎక్కించుకోరాదన్నారు. ప్రయాణికుల ప్రాణాలు మీ చేతుల్లో ఉంటాయని, అత్యంత జాగ్రత్తగా విధులు నిర్వహించాలన్నారు.

## శరన్నవరాత్రి పోస్టర్ల విడుదల



**నందికొట్కూరుటౌన్, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త :** పట్టణంలోని కోటా వీధిలో వెలసిన శ్రీ వీరభద్ర స్వామి దేవాలయంలో గురువారం వీరశైవ మహిళా కమిటీ సభ్యులు శరన్నవరాత్రి ఉత్సవాల నిర్వహణకు సంబంధించిన పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా మహిళా కమిటీ సభ్యులు కాళ్లూరి లక్ష్మి, రేణుకాదేవిలు మాట్లాడుతూ శరన్నవరాత్రుల సందర్భంగా అమ్మవారి విగ్రహాన్ని ఏర్పాటు చేసి తొమ్మిది రోజుల పాటు అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తామన్నారు. వీరశైవ మహిళలంతా ఈ ఉత్సవాల్లో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని వారు కోరారు.

## ప్రజల కోసం పని చేస్తున్న మంచి ప్రభుత్వం



**ప్యాపిలి సెప్టెంబరు26 ప్రభాతవార్త:** రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ప్రజల కోసం పని చేస్తున్న మంచి ప్రభుత్వమని టిడిపి నాయకులు కోదండరామయ్య, కుమార్‌గౌడులు అన్నారు. మండల పరిధిలోని వెంగళాంపల్లె గ్రామంలో గురువారం ఈవోఆర్డీ బాలకృష్ణుడు ఆధ్వర్యంలో మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. అందులో భాగంగా ఇంటింటికి వెళ్లి వందరోజులలో కూటమి ప్రభుత్వం చేసిన పనులను ప్రజలకు వివరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల మేరకు వృద్ధాప్య, వితంతు పించన్‌ను మూడు వేల నుండి నాలుగు వేలు, వికలాంగుల ఫించన్‌ను మూడు వేల నుండి ఆరువేల రూపాయలకు పెంచి ప్రతి నెల 1న పంపిణి ప్రభుత్వం పంపిణి చేస్తున్నదని తెలిపారు. అదే విధంగా మెగా డిఎస్సీ నోటిఫికేషన్, ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దు, అన్న క్యాంటిన్లను ఏర్పాటు చేసి పేదల ఆకలిని తీర్చి ప్రజా ప్రభుత్వంగా నిలిచిందని స్పష్టం చేశారు. విజయవాడలో సంభవించిన వరదలలో భాదితులకు అండగా నిలిచి ప్రభుత్వం ఆదుకుందని గుర్తు చేశారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, గ్రామ టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పోరాట స్పూర్తిని చాటిన చాకలి ఐలమ్మ

**జూపాడుబంగ్లా, సెప్టంబర్ 26, ప్రభాతవార్త**



ప్రజా వ్యతిరేక పాలనపై ధిక్కారాన్ని ప్రకటించిన చాకలి ఐలమ్మ ప్రతిఘటనా తత్వం ఎల్లవేళలా ఆదర్శమని, భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను, పోరాట స్పూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పు కణిక, వీర వనిత చాకలి ఐలమ్మ అని పలువురు వక్తలు అన్నారు. జూపాడుబంగ్లాలో గురువారం చాకలి ఐలమ్మ 129 వ జయంతి సందర్భంగా ఆమె విగ్రహానికి మహిళా నాయకురాలు వెంకట రమణమ్మ పూలమాల వేసి ఘనంగా నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాటి తెలంగాణ సాయుధ పోరాట కాలంలో ఆ యోధురాలు ప్రదర్శించిన ధైర్య సాహసాలు, చైతన్యం నేటి తరానికిత ఎంతో స్పూర్తి అని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా ఐలమ్మ జయంతి, వర్ధంతి వేడుకలు నిర్వహిస్తున్నట్లుగానే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా ఐలమ్మ జయంతి, వర్ధంతిని అధికారికంగా నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రరజక సంఘం మాజీ నాయకులు బస్తిపాటి మౌలాలి, మండల రజక సంఘం అధ్యక్షులు రామాంజనేయులు, ఉపాధ్యక్షులు బండ్ల రవి, ప్రచార కార్యదర్శి నాగభూషణం, సిపిఐ నాయకులు రమేష్, అంబేద్కర్ యుజన సంఘం అధ్యక్షులు ఆర్ఎంపి డాక్టర్ ఎర్రన్న, చెంచు సంఘం అధ్యక్షులు పుల్లయ్య, నంద్యాల, పాలముల పాడు రజక సంఘం అధ్యక్షులు వెంకటేశ్వర్లు, శ్రీరామక ృష్ణ, సర్పంచ్ మోటు బాలయ్య, ఫ్రెండ్స్ హెల్ప్ సంఘం అధ్యక్షులు గోపాల్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం మండలంలో రజకులందరూ సమావేశమై ఆరుగురు సభ్యులతో కూడిన తాత్కాలిక అడక్ కమిటిని ఎన్నుకున్నారు. ఈ కమిటీ చైర్మెన్‌గా రామాంజనేయులు, కన్వీనర్‌గా నాగాభూషణం, సభ్యులుగా రవి కుమార్, గొరిసా శ్రీను, మధు, శ్రీనివాసులు ఎన్నికైయారు.

## విద్యలో మార్గదర్శక ప్రణాళికను పాటిద్దాం

**: రాబోయో బావి తరాలలో విద్యను.. స్వర్ణాంధ్ర 2047 తీర్చిదిద్దుదాం**

**: ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల భవిష్యత్‌కు బాటలు వేద్దాం**

**ఆత్మకూరు, సెప్టెంబర్26, ప్రభాతవార్త:** స్వర్ణాంధ్ర 2047 సంవత్సరానికి విద్యార్థుల భవిష్యత్‌ను విద్యాశాఖ అధికారులు ఒక ఆశయంతో ముందుకు వెళ్లే విదంగా ప్రణాళికలు రూపొందించుకోవాలని మండల విద్యాశాఖ అధికారులు బాలాజి నాయక్, సురేష్‌లు పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండలంలోని ప్రధాన ఉపాధ్యాయులకు టీచర్స్ ప్రొఫిషనల్ డౌలప్‌మెంట్ కోర్సులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో విద్యాశాఖ అధికారులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు అన్ని విదాలుగా మౌళిక సదుపాయాలు కల్పించి విద్యార్థులకు చదువులో క్రమ శిక్షణ ఇవ్వాలని అన్నారు. విద్యార్థుల హజరు, సమయపాలన, పాఠశాలల పరిశుభ్రతతో పాటు మార్కుల నమోదు ఆన్‌లైన్ విధానంలో పొందపరుచే విదంగా ముందుకు వెళ్లాలని సూచించారు. రాబోయో బావితరాలలో విద్యార్థుల భవిష్యత్‌ను తీర్చిదిద్దే విదంగా ప్రభుత్వ పాఠశాలలు 2047 సంవత్సరం లోపు ప్రపంచ దేశాలను ఆదర్శంగా బారతదేశంలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విద్యాశాఖలో మొదటి స్థానంలో నిలవాలని విద్యాశాఖ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిద పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, టీచర్లు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## మంచి పౌష్టికాహారంతో ఆరోగ్యం మెరుగ్గా ఉంటుంది...

**- ప్రతిఒక్కరూ పౌష్టికాహారాన్ని తప్పనిసరిగా తీసుకోవాలి సీడీపీఓ ఉమామహేశ్వరి**



**ఆదోనిటౌన్, సెప్టెంబర్26, ప్రభాతవార్త:** మంచి పౌష్టికాహారంతో ఆరోగ్యం మెరుగ్గా ఉంటుందని, మంచి పౌష్టికాహారం తప్పనిసరిగా తీసుకోవాలని సీడీపీఓ ఉమామహేశ్వరి పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం మండలంలోని మదిరె గ్రామంలోని 5వ అంగన్‌వాడీ కేంద్రంలో సీడీపీఓ, మండల సూపర్‌వైజర్‌ల ఆధ్వర్యంలో పౌష్టికాహార మాసోత్సవాలు నిర్వహించారు. పోషణ అభివృద్ధికి తోడ్పడే ఆహార పదార్థాలు, ఆకుకూరలు, రకరకాల పిండి వంటలతో, మిల్లెట్స్ ఉపయోగించి చేసే వంటకాలను స్టాల్‌లాగా ప్రదర్శిస్తూ వాటి ప్రాముఖ్యతను తెలియజేశారు. మహిళలు, కిశోర బాలికల్లో రక్తహీనతను ఎలా నివారించాలో గర్భిణులకు అవగాహన కల్పించారు. అనంతరం గర్భిణీలకు సీమంతం కార్యక్రమం చేపట్టారు. పసి పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమాలు చేపట్టారు. ప్రభుత్వం చేపట్టే పౌష్టికాహార మాసోత్సవాలను సద్వినియోగం చేసుకోవాలని సీడీపీఓ సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌కే సునీత, అంగన్‌వాడీ కార్యకర్తలు వెంకమ్మ, ధనలక్ష్మి, సుగుణ, మున్ని, ప్రభావతి, ఉషారాణి, అధికారులు పాల్గొన్నారు.

## వేముగోడు ఏరువాక కేంద్రంలో శిక్షణ కార్యక్రమం



**గోనెగండ్ల సెప్టెంబరు 26 ప్రభాతవార్త :** ఏరువాక కేంద్రం ఆధ్వర్యంలో శనగ సాగులో మేలైన యాజమాన్య పద్ధతులపై వేముగోడు గ్రామంలో రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ శిక్షణ కేంద్రంకు డాట్ సెంటర్ కో అర్డినేటర్ డాక్టర్. సుజాత, ఏడీఏ మహమ్మద్ ఖాద్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాట్ సెంటర్ కో అర్డినేటర్ డా. సుజాత, ఏడీఏ మహమ్మద్ ఖాద్రి మాట్లాడుతూ మేలైన రకాలైన ఎన్‌బిఇజి 452,857,776 మరియు 1267 రకాల గురించి ఆక్టోబరు 15వ తేది నుంచి నవంబరు నెల 15వ తేది లోపల విత్తుకోవాలని తెలిపారు. అలాగే కిలో విత్తనానికి విటావాక్స్ పవర్ 1 .5గ్రాములు పట్టించి విత్తన శుద్ధి చేసుకుని ఎండు తెగులు మరియు మొదలుకొని తెగులు రాకుండా చూసుకోవాలని అన్నారు. ఎకరానికి 125 కిలోల సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ మరియు 18 కిలోల యూరియా విత్తనంతో పాటు నేలలో వేసుకోవాలని సూచించారు. పొలంలో కలుపు మొలకెత్తకుండా విత్తిన 48 గంటల లోపల పెండిమితాలిన్ ఒక లీటర్ 200 లీటర్ల నీళ్లలో కలిపి ఎకరా పొలంలో పిచ్చికారి చేసుకోవాలని అన్నారు. వేరుకులు ఆశించే పొలంలో రెండు కిలోల ట్రైకోడెర్మా విరిడి నాలుగు నుంచి ఐదు కిలోల వేప పిండి 90 నుంచి 100 కిలోల బాగా చిలికిన పేడ ఎరువు కలిపి నీడలో 20 నుంచి 25 రోజులపాటు మొగ్గ పెట్టె ఎకరా పొలంలో చల్లుకోవాలని సూచించడం జరిగింది. దీంతో పాటు ప్రస్తుతం కంది పంటలో ఉన్న వెర్రి తెలుగు అదుపునకు ప్రాపర్ డైట్ 2 ఎమ్ఎల్ లీటర్ నీటికి కలిపిన 200 లీటర్ల మందు ద్రావణాన్ని ఎకరా పొలంలో పిచికారి చేసుకోవాలని తెలిపారు. వెర్రి తెగులు ఆశించిన మొక్కలను పొలంలో నుంచి తీసివేయాలని అన్నారు. వరిలో అగ్గి తెగులు నివారణకు వేసాప్రదీయల్ 300 మిల్లీలీటర్లు ,200లీటర్ల నీటిలో కలిపి ఎకరా పొలంలో పిచికారి చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గోనెగండ్ల మండల వ్యవసాయశాఖ అధికారిని శ్రీమతి జి.హేమలత, వ్యవసాయ సహాయకులు డి.జాకిర్, ఎం.లక్ష్మన్న, గ్రామ రైతులు పాల్గొన్నారు

## స్కూల్ పిల్లల ఆటో డ్రైవర్‌లకు కౌన్సిలింగ్

**గోనెగండ్ల సెప్టెంబరు 26 ప్రభాతవార్త**

మండల పరిధిలోని గాజులదిన్నె ప్రాజెక్టు క్రాస్ రోడ్డు దగ్గర గురువారం సాయంత్రం స్కూల్ పిల్లలని తీసుకొని వచ్చే స్కూల్ ఆటోలపైన స్పెషల్ డ్రైవ్ సీఐ గంగాధర్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ గంగాధర్ మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు స్కూల్ పిల్లలను జాగ్రత్తగా తీసుకువెళ్లాలని అన్నారు. అలాగే ఆటోలోని పిల్లలను ఎక్కువ మందిని ఎక్కించుకొని వెళ్లారాదని అన్నారు. ఆటోలో పిల్లలను తీసుకువెళ్లెటప్పుడు జాగ్రత్తగా తీసుకువెళ్లాలని తెలిపారు. అజాగ్రత్తగా స్కూల్ పిల్లలని తరలిస్తున్న ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్ ఇచ్చి కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ప్రమాదకరంగా మరొక్క సారి పిల్లలని తరలిచడం జరిగితే ఆటోను సీజ్ చేయడం జరుగుతుందని సీఐ తెలిపారు.

## స్వర్ణాంధ్ర విజన్ 2047 సమావేశానికి అధికారుల గైర్హాజర్ ..!

**- పిలుపు లేక హాజర్ కాని సర్పంచులు**



**కోడుమూరు, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త :** స్వర్ణాంధ్రే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం ఆ దిశగా విజన్ 2047 లక్ష్యంతో ముందుకు సాగేందుకు ప్రణాళికలను రూపొందించు కుంటోంది. ఆ దిశగా అడుగులేసేందుకు ఇటు ప్రజాప్రతినిధులను అటు పాలక వర్గాల సైతం భాగస్వాములను చేసేందుకు మొదటగా మండల స్థాయి అధికారుల నుంచి కదలికలను కదిలిస్తోంది. ఇందులో భాగమే గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడివో చంద్రశేఖర్ సారథ్యంలో నిర్వహించాల్సిన స్వర్ణాంధ్ర విజన్ 2047 సమావేశానికి ఆ అధికారే గైర్హాజర్ అయ్యారు. దీంతో మండల మండల స్థాయి అధికారులతో పాటు, ఆయా గ్రామాల సర్పంచ్‌లకు ఎలాంటి పిలుపు లేక పోవడంతో వారంతా హజర్ కాలేక పోవడం శోచనీయం. కాగా పత్రికలల్లో వచ్చిన సమాచారంతో ఈ సమావేశానికి ఒకరిద్దరు మాత్రమే ఎంపిటీసీ సభ్యులు హాజరైనా.. వారు కూడా అధికారులు లేక పోవడంతో వారిద్దరూ కూడా వెనుదిరిగి పోవడం శోచనీం. దీంతో సమావేశానికి అధికారుల జాడతో పాటు పాలక వర్గం సభ్యులంతా రాక పోవడంతో మందిరం వెలవెల బోయింది. మారు మూల కుగ్రామాల సైతం స్వర్ణాంధ్రతో రూపు రేఖలను మార్చేదిశగా చేపట్టుతున్న విజన్ 2047కు ఆదిలోనే హంస పాదు అన్న చందంగా ప్రభుత్వ లక్ష్యాలను, ఆశయాలను ఇక్కడి అధికారుల పనితీరు వల్ల ఆశయం నీరు గారి పోతుందనడానికి ఈ సమావేశమే అద్దం పడుతోంది.

## గృహనిర్మాణాలు పూర్తిచేసుకునేలా చర్యలు తీసుకోండి

**కొత్తపల్లి, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త:**



మండలంలోని లబ్దిదారులు లేఅవుట్‌లలో గృహనిర్మాణాలు పూర్తిచేసుకునేలా అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని సోషల్ వెల్ఫేర్ డిడి మండల ప్రత్యేక అధికారి చింతామణి సూచించారు. గురువారం స్థానిక ఎంపీడిఓ కార్యాలయంలో ఎంపీడిఓ మేరి ఆధ్వర్యంలో హౌసింగ్ శాఖ సిబ్బంది ఎన్ఆర్ఈజిఎస్ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో 235 మంది లబ్దిదారులకు గృహనిర్మాణాలు చేసుకునేందుకు ప్రభుత్వం నుండి అనుమతులు ఉన్నాయన్నారు. అందులో శివపురం, గోకవరం, కొత్తపల్లి, గ్రామాల మొదటి లేఅవుట్‌లలో 107 మంది లబ్దిదారులు గృహలను నిర్మాణంచే సుకునేందుకు ముందుకు వచ్చారన్నారు. అందులో కొంత మంది గృహలు నిర్మాణం చేసుకుంటు న్నారన్నారు. వీటి నిర్మాణాలపై లబ్దిదారులకు ఈనెల 28న లేఅవుట్‌లలో అవగాహన కార్యక్రమం ఏర్పాటుచేయాలని సూచించారు. మొత్తం లబ్దిదారుల మార్చి నెల 2025 కల్లా నిర్మాణాలు పూర్తిచే యించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇచ్చిన లక్ష్యాలను అధికారులు త్వరగా పూర్తిచేసేందుకు కృషిచేయా లన్నారు. కార్యక్రమంలో ఎంపీడిఓ మేరి, ఏపీఓ రేష్మా, ఇంచార్జీ హౌసింగ్ ఏఈ పాండునాయక్, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఈ జుబేర్, ఎన్ఆర్ఈజిఎస్ సిబ్బంది, పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## సంక్షేమ పాలన అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం..

**- టిడిపి నాయకుడు పాటిల్ సుధాకర్‌రెడ్డి**

**తుగ్గలి, సెప్టెంబరు 26, ప్రభాతవార్త :** సంక్షేమ పాలన అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని టిడిపి నాయకుడు పాటిల్ సుధాకర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు తిరుపాల్ నాయుడు, ఉపాధ్యక్షులు వెంకట్రాముడుచౌదరిలు అన్నారు. గురవారం మండల పరిధిలోని పగిడిరాయి, పగిడిరాయి కొత్తూరు, బొల్లవానిపల్లె గ్రామాలలో ఎమ్మెల్యే శ్యాంకుమార్ ఆదేశాల మేరకు ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి 100రోజులు అయిందన్నారు. గడిచిన వందరోజులలో ప్రభుత్వం అనేక ప్రజా హర్ష నిర్ణయాలు తీసుకుందని వివరించారు. పించన్లురూ.1000లు ఒకేసారి పెంచి ఇవ్వడమే కాకుండ గత మూడునెలల బకాయిలను కూడా లబ్దిదారులకు అందించి ఎన్నికల హామీని నిలుపుకున్నారన్నారు. రానున్న రోజుల్లో ఉచిత గ్యాస్ సిలిండర్లు పథకాన్ని అమలు చేసి మహిళలకు లబ్ధి చేకూర్చనున్నట్లు వివరించారు. గత ప్రభుత్వ అరాచక పాలనను గుర్తించిన సిఎం చంద్రబాబు ప్రజల పించన్లు, అన్నాక్యాంటీన్లు, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుతో పాటు అనేక చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నారన్నారు. అందుకే ఇది ప్రజా ప్రభుత్వమని ప్రజల చేత పిలవబడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం నాయకుడు కొత్తూరు చక్రపాణి, ఫీల్డ్ అసిస్టెంట్ రాము, మార్కెట్‌యార్డు మాజీ డైరెక్టర్ గుండమ్మయ్య, ఎర్ర మీసాలు సుంకన్న, డీలర్ రంగస్వామి, నక్కల రమేష్, బూత్ కన్వీనర్ నాగార్జున, చంద్రమోహన్, లాలప్ప, వీఆర్ఓ రంగన్నతో పాటు ఆయా శాఖ సచివాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సేవాగుణంతో మానవ జన్మ సార్థకం చేసుకోవాలి

**దేవనకొండ, సెప్టెంబరు 26, ప్రభాతవార్త**

సేవాగుణంతో మెలిగినప్పుడే మానవ జన్మ సార్థకం అవుతుందని పత్తికొండ వ్యవసాయ శాఖ ఏడిఎ విజయమోహన్, మండల వ్యవసాయ అధికారి సురేష్‌బాబు, సరస్వతి విద్యానికేతన్ కరస్పాండెంట్ కృష్ణమూర్తిలు అన్నారు. గ్రామానికి చెందిన గుంటూరు ముద్దన రామారావు 19వ వర ్ధంతిని పురస్కరించుకుని ఆయన కుమారులు వేణుగోపాలరావు, సదాశివరావుల ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రమైన దేవనకొండలో జిల్లా పరిషత్ హైస్కూల్‌లో 800మంది విద్యార్థులకు మామిడి మొక్కలను పంపిణీ చేశారు. పాఠశాల ఆవరణలో మామిడి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవ మానవాలి మనుగడకు, పర్యావరణ పరిరక్షణకు ఎంతో ఉపయోగపడుతున్న చెట్లను పెంచడం ప్రతిఒక్కరి భాధ్యత అన్నారు. పండ్ల మొక్కలను సంరక్షించుకుంటే ఫలాలను అందిస్తాయన్నారు. పంపిణీ చేసిన మామిడి మొక్కలను ఇంటి ఆవరణలో, పొలం గట్టులో నాటుకోవాలని విద్యార్థులకు సూచించారు. గ్రామంలో జరిగే ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలలైనా వేణుగోపాలరావు బ్రదర్స్ ముందుంటారన్నారు. విద్యార్థులు కూడా సేవాభావాన్ని అలవర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో చిట్టెం నాగేష్, పత్తికొండ, తుగ్గలి, వ్యవసాయ అధికారులు వెంకటరాముడు, పవన్ కుమార్, ఏఈఓ యోగేంద్ర, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారంతో ఆరోగ్యం పదిలం....

**- మంచి పౌష్టికాహారం తప్పనిసరిగా తీసుకోవాలి : సీడీపీఓ కోటేశ్వరి**



**మిడుతూరు, సెప్టెంబర్26, ప్రభాతవార్త;** పౌష్టికాహారంతో ఆరోగ్యం పదిలంగా ఉంటుందని, మంచి పౌష్టికాహారం తప్పనిసరిగా తీసుకోవాలని సీడీపీఓ కోటేశ్వరి పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం మండలకేంద్రమైన మిడుతూరులోని వెలుగు కార్యాలయంలో మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమశాఖ ఐసీడీఎస్ సీడీపీఓ కోటేశ్వరమ్మ సమక్షంలో మండల సూపర్‌వైజర్‌లు వరలక్ష్మి, రేణుకాదేవి అధ్యక్షతన పౌష్టికాహార మాసోత్సవాలు నిర్వహించారు. పోషణ అభివృద్ధికి తోడ్పడే ఆహార పదార్థాలు, ఆకుకూరలు, రకరకాల పిండి వంటలతో, మిల్లెట్స్ ఉపయోగించి చేసే వంటకాలను స్టాల్‌లాగా ప్రదర్శిస్తూ వాటి ప్రాముఖ్యతను తెలియజేశారు. మహిళలు, కిశోర బాలికల్లో రక్తహీనతను ఎలా నివారించాలో గర్భిణులకు అవగాహన కల్పించారు. అనంతరం గర్భిణీలకు సీమంతం కార్యక్రమం చేపట్టారు. పసి పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమాలు చేపట్టారు. ప్రభుత్వం చేపట్టే పౌష్టికాహార మాసోత్సవాలను సద్వినియోగం చేసుకోవాలని సీడీపీఓ సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ, ఎంఈఓ, హెల్త్ సూపర్‌వైజర్, అధికారులు పాల్గొన్నారు.

## నిత్యన్నదాన, గోసంరక్షణ, ప్రాణదాన ట్రస్ట్‌కు దాతలు విరాళం

**శ్రీశైలంప్రాజెక్టు, సెప్టెంబర్26, ప్రభాతవార్త :** శ్రీశైలం మహాపుణ్యక్షేత్రంలో దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్యఅన్నదాన వితరణ పథకంనకు గురువారంనాడు చతిస్‌ఘడ్ రాష్ట్ర వాస్తవ్యులు బి.విజయమౌనిక, భైలాలి అనుదాతలు రూ.1,11,100/- విరాళమును దేవస్థానం సహాయ కమీషనర్ ఇ.చంద్రశేఖర్‌రెడ్డికి అందజేయడం జరిగింది. ఈక్రమంలోనే తెలంగాణా రాష్ట్రం హైదరబాద్ వాస్తవ్యులు ఏ.రామాంజనేయులు అనుదాత అన్నప్రసాద వితరణకు రూ.1,00,100/-లను, మరియు గోసంరక్షణ పథకానికి 1,00,100/ల విరాళమును, మరియు ప్రాణదాన ట్రస్ట్‌కు రూ.1,00,100/-ల విరాళమును దాతలు పర్యవేక్షకురాలు టి.హిమబిందుకు అందజేసారు. దాతలు ఇరువురు విడివిడిగా విరాళమును అందజేయడం జరిగింది. విరాళం అందజేసిన దాతలకు దేవస్థానం తరుపున దాతకు తగు రశీదు, ప్రసాదాలు, శేషవస్త్రం అందజేసి ఘనంగా సత్కరించారు.

## విద్యార్థులు జిల్లాస్థాయికి ఎంపిక

**నందవరం, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త:** నియోజకవర్గస్థాయిలో నిర్వహించిన క్రీడా పోటీలలో నందవరం మండలం కనకవీడు గ్రామానికి చెందిన విద్యార్థులు జిల్లాస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. గురువారం ఎమ్మిగనూరు ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలలో నిర్వహించిన చెస్, యోగ క్రీడా పోటీల్లో జిల్లాస్థాయికి వీరబాబు, వీరేంద్ర కబడ్డీలో బాలురు 14 విభాగంలో ప్రకాష్, రవీంద్ర, రఫీక్, బాలికల విభాగంలో వీరేశమ్మా, శైలజ, గౌతమి, అనసూయ, శారద జిల్లాస్థాయికి ఎంపికయ్యారు. ఈసందర్భంగా వివిధ క్రీడల్లో ప్రతిభకనబరిచిన విద్యార్థి విద్యార్థినిలకు ప్రధానోపాధ్యాయులు గౌరమ్మ ఉపాధ్యాయులు జ్ఞానప్రకాష్, విజయ్, రాము, రామాంజనేయులు, నాగరాజు, వెంకటేశప్ప, కుమార్, వెంకటేష్ దవలేశ్వరి, మీనాక్షి, పిడి ఈరన్న అభినందించారు.

## హిందూదేవాలయాల నిర్వహణను హిందూ సమాజానికి అప్పగించాలి

**కర్నూలు విద్య, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త:**



హిందూ దేవాలయాల నిర్వహణను హిందూ సమాజానికి అప్పగించాలని విశ్వహిందూ పరిషత్ కేంద్రీయ కార్యకారిణి సభ్యులు యొక్కలి రాఘవులు అన్నారు. గురువారం విశ్వ విశ్వహిందూ పరిషత్ కర్నూలు కార్యాలయంలో కరూ ్నల్ విభాగ్ సమావేశం (కర్నూలు-నంద్యాల)రెండు రెవిన్యూ జిల్లాల సమావేశం జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన విశ్వహిందూ పరిషత్ కేంద్రీయ కార్యకారిణి సభ్యులు యొక్కలి రాఘవులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లోని ప్రముఖ ఇటీవల హిందూ ఆలయాల విషయంలో ప్రసాదాల తయారీ విషయంలో జంతువుల కోవ్వుతో కలుషితం చేయడం హిందూ సమాజాన్ని విపరీతమైన ఆందోళనకు గురిచేస్తుందని ఈవిషయంపై ప్రభుత్వం వెంటనే నిజ నిజాలను నిగ్గుతెల్చడం ప్రథమ బాధ్యతగా భావించి అనుమానితులపై వెంటనే కేసు బుక్‌చేసి సుప్రీంకోర్టు రిటైర్డు, సుప్రీంకోర్టు జడ్జీ చైర్మన్‌గా ఉంచి ప్రధాన ధార్మిక సంస్థల ప్రతినిధులను సభ్యులుగా ఉంచి కమిటీ వేసి అన్నిప్రధాన ఆలయాల్లో తనిఖీలు నిర్వహించి పూర్తినివేదికను కోర్టుకు అందించి సంబంధిత దోషులకు కఠినమైన శిక్ష విధించాలని డిమాండ్ చేశారు. దక్షిణాంధ్ర రాష్ట్ర అధ్యక్షులు నందిరెడ్డి సాయిరెడ్డి మాట్లాడుతూ రాబోయే రెండు రోజుల్లో తిరుమల తిరుపతి ప్రసాదం అపవిత్రం చేసినందుకు పెద్ద కార్యక్రమం నిర్వహించబోతున్నామని తెలిపారు. ఈకార్యక్రమంలో ప్రాంత సహకార్యదర్శి ఎస్ ప్రాణేష్, కోశాధికారి సందడి మహేశ్వర్, సహకోశాధికారి గూడా సుబ్రమణ్యం, బజరంగ్‌దల్ కన్వీనర్ పోలేపల్లి సందీప్, మాతృశక్తి కన్వీనర్ గౌరి, మాతృశక్తి జిల్లా కన్వీనర్ రాధిక, దుర్గావాహిని కన్వీనర్ లక్ష్మీ, కో-కన్వీనర్లు భార్గవి, సిందూరం శ్రీవాణి, ఆదోని, కర్నూలు, నంద్యాల నుండి కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రపంచంలోనే విజనరీ నాయకుడు చంద్రబాబు..

- అభివృద్దే ధ్యేయంగా ర్రాష ప్రభుత్వం వంద రోజుల పాలన..
- ఇది మంచి ప్రభుత్వం అనడానికి నిదర్శనం ఇంకేమి కావాలి..
- ఎంపీ బస్తీపాడు నాగరాజు, మంత్రాలయం ఇంచార్జీ రాఘవేంద్రరెడ్డి..



**కోసిగి, సెప్టెంబరు 26, ప్రభాతవార్త**

అంతర్జాతీయ స్థాయిలో భారతదేశం మొదటి మూడు అగ్రగామి దేశాలలో 2047 సంవత్సరం నాటికి ఒకటిగా ఉండాలనిఆలోచన చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రపంచంలోనే విజనరి ఉన్న నాయకుడని, అభివృద్దే ధ్యేయంగా రాష్ట్రప్రభుత్వం వందరోజుల పాలన సాగించిందని కర్నూలు పార్లమెంట్ సభ్యులు బస్తీపాడు నాగరాజు అన్నారు.. కోసిగి మండల కేంద్రంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం గురువారం గ్రామ సర్పంచ్ సంజిపోగు అయ్యమ్మ అధ్యక్షతన సందడివాతావరణంలో జరిగింది..మంత్రాలయం టీడీపీ ఇంచార్జీ నల్లగౌను రాఘవేంద్రరెడ్డితో పాటు కర్నూలు ఎంపీ బస్తీపాడు నాగరాజు, జనసేన జిల్లా నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డి, మంత్రాలయం జనసేన నాయకులు లక్ష్మన్న, కోసిగి మండల ప్రత్యేక అధికారి, జిల్లా విద్యాధికారి శామ్యుల్‌లు ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు..ముందుగా టీడీపీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు చిత్ర పటానికి పాలభిషేకం చేసారు.. అనంతరంమాజీ జెడ్‌పిటీ జక్కనగేని వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీ బస్తీపాడు నాగరాజు మాట్లాడుతూ ప్రజలకు మంచి చేస్తున్న ఎన్‌డిఏ కూటమి ప్రభుత్వాన్ని మంచి ప్రభుత్వం అని ప్రజలందరూ ముక్త కంఠంతో ఒప్పుకుంటున్నారని, ఇది మంచి ప్రభుత్వం అనడానికి ఇంకేమి నిదర్శనం కావాలన్నారు..గత ఐదేళ్లుగా మీకు ఇంత ఇచ్చాం అని చెప్పడం తప్ప ప్రజల మంచి కోసం ఏం చేసారో చెప్పలేని స్థితిలో గత పాలకులు ఉన్నారని, వందరోజుల్లో ఏం చేసామో ప్రజల ముందుకు వచ్చి ధైర్యంగా చెప్పుకునే స్థితిలో తమ ప్రభుత్వం ఉందన్నారు.. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ల నాయకత్వంలో రాష్ట్రంలో అస్తవ్యస్తంగా ఉన్న వ్యవస్థలనుగాడిలో పెట్టడమే కాకుండా రాష్ట్రంలోని ప్రతి గ్రామం ప్రగతి పథంలోకి వెళ్లేలా కృషి చేస్తున్నారన్నారు.. వృద్ధులకు, వితంతువులకు ఒకేసారి రూ.1000లు పెంచి నాలుగు వేల రూపాయలు పింఛన్‌ను ఇచ్చామని తెలిపారు.. ఇక డీఎస్సీ అభ్యర్థుల కోసం 16వేలకు పైగా ఖాళీలను భర్తీ చేయడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు మొదటి సంతకం చేసారని గుర్తుచేసారు..ఇక ఉప ముఖ్యమంత్రి పవన్ పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా అధికారం చేపట్టిన వంద రోజుల పాలనలో గతప్రభుత్వం నిర్వీర్యం చేసిన పంచాయతీలకు పూర్వపు వైభవం వచ్చేలా కృషి చేస్తున్నాడని తెలిపారు..అనంతరం ఎస్సీ వర్గీకరణసాధనకు సంబందించి ఎంఆర్‌పీయస్ ఆధ్వర్యంలో ఎంపీకి వినతి పత్రం అందించారు..ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులుముత్తారెడ్డి, సాగునీటి సంఘం మాజీ అధ్యక్షులు పలె ్లపాడు రామిరెడ్డి, మాజీ జెడ్‌పిటీ తోవి రామకృష్ణ, మండల కన్వీనర్ జ్ఞానేష్,నాయకులు వక్రాణి వెంకటేశ్వర్లు, మాణిక్యరాజు, తహాశీల్దార్ నిత్యానందరాజు, ఎంపీడీవో రాజేంద్రప్రసాద్, ఎంఈవో-శోభారాణి, అంగన ్వాడీ సూపర్‌వైజర్ కాత్యాయిని, ఎపియం సత్యమ్మ, నీటిపారుదల ఇంజనీరు మల్లికార్జునరెడ్డి, ఎపివో చంద్రశేఖర్, పట్టణ అధ్యక్షులు చింతలగేని నర్సా రెడ్డి, ఖలందర్, నాడిగేని అయ్యన్న, కూటమి పార్టీల నాయకుల, కార్యకర్తలుతదితరులు పాల్గొన్నారు..

## శిరువెళ్లకు సంక్షోభంలో సంక్షేమం వర్ధించదా..?



### : ఇలాఉంటే రోగాలు రావా?

**నంద్యాల, సెప్టెంబరు 26,ప్రభాతవార్తప్రతినిది**

రాష్ట్రంలో ఎన్ని ఇబ్బందులు ఉన్న మా ప్రభుత్వం సంక్షబములో కూడా సంక్షేమము అందిస్తు ప్రజల అరోగ్యము కోసం ప్రజలకు అంటు వ్యాదులు ప్రభలకుండా పారిశుద్య పనులు చేస్తున్నామని గొప్పలు, చెబుతున్నారు సరే పంచాయితీలకు కొత్త వెలుగులు తెచ్చామని డప్పు కొట్టుతున్నారు సరే మరి మండల కేంద్రమైన శిరువెళ్ల అందాలు ఒక్క సారు చూడండిఅంటు ప్రజలు అంటున్నారు. శిరువెళ్ల గ్రామ అబివృద్ధి నెంబరు ఒన్ అని చెప్పే నాయకులకు అదికారులకు ఇక్కడ నెలకొన్నసమస్యలు కనబడడంఒ లేదా అంటు ప్రజలు ప్రశ్నిస్తున్నారు. శిరివెళ్ల మెట్ట మీద హైవే కింద తేలికపాటి వర్షానికే అడుగులోతు నీరు నిలబడి ఉండడంతో పాదచారులు నడువడానికి ఇబ్బందులు పడుతూ మెట్ల మార్గం ద్వారా హైవేపై నుండి రోడ్డు దాటుతూ ప్రమాదాలు జరిగిన సందర్భాలు చాలా ఉన్నాయి. అయినా పంచాయతీ అదికారులు నీరు నిల్వకుండా త్రోవ చూపడములో విఫలమైనారని అరోపిస్తున్నారు. శిరువెల్ల మండల కేంద్రమైన ఎంఅర్‌ఓ కార్యాలయానికి చుట్టూ ప్రక్కన వున్న గ్రామాలనుండి ఎంతో మంది వస్తుంటారు కాని వర్షము పడితే ఎంఅర్‌ఓ కార్యాలయం ముందు ఒక మడుగు ఏర్పడి నీరు ఎటు పోక రోగాలు వస్తున్నాయి. అసలే వర్షాకాలం మురికతో దోమలు చేరి అంటు వ్యాదలు ప్రభలుతున్నాయి. ఏ అసుపత్రి చూసి రోగాలతో కిట కిటలాడుతుంది సీజనల్ వ్యాదులతో పాటు టైఫాయిడ్ మలేరియా డెంగూ వ్యాదుల సోకుతున్నాయి. చేతులు కాలాక అకులు పట్టుకోవడము కంటే ముందుగనే అకులు పట్టుకుంటే బాగుటుందని అంటున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పారిశుద్య వారోత్సవాలు చేస్తున్నారు ఎందుకో ఎవరికి అర్థము కావడము లేదు. ఇలాంటి గ్రామాల్లో పారిశుద్య పనులు చేపట్టిన పిదప వారోత్సవాలు చేస్తే బాగుటుందని ప్రజలు కోరుతున్నారు.

## ప్రజలు మెచ్చే పాలన అంధిస్తున్న ఘనత ముఖ్యమంత్రి -ఎమ్మెల్యే



**నందికొట్కూరు,సెప్టెంబర్ 26,ప్రభాతవార్త:**

గత వందరోజులలో ప్రజలు మెచ్చే పాలన అందించిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకే దక్కుతుందని నందికొట్కూరు నియోజకవర్గం ఎమ్మెల్యే గిత్తా జయసూర్య అన్నారు. గురువారం ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని 26వ వార్డు హౌసింగ్ బోర్డు కాలనీలో కౌన్సిలర్ మందడి వాణి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని ఇంటింటికి తిరిగి కరపత్రాలను, స్టిక్కర్లను అందజేసి ప్రభుత్వ పథకాలను ఆయన వివరించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఇప్పటికే రూ.3వేల పించన్‌ను రూ.4 వేలకు పెంచారని,ధీపావళికి మూడు ఉచిత సిలెండర్లు, మిగిలిన హామీలను త్వరలోనే అమలు చేయడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వం నిర్వాహకం వలన రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దారుణంగా తయారయిందని, దానిని గాడిలో పెట్టేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అహోర్నిశలు కృషి చేస్తున్నాడని ఆయనకు అండగా ప్రజలు నిలవాలని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ బేబి, మున్సిపల్ వైస్ ఛైర్మన్ మొల్లా రబ్బానీ, కౌన్సిలర్లు జాకీర్‌హుస్సేన్, బాస్కర్‌రెడ్డి, టిడిపి నాయకులు మందడి రవీంద్రారెడ్డి, మల్లికార్జునరెడ్డి, న్యాయవాది జాకీర్, ముర్తుజావలి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య స్కూల్‌ను పరిశీలించిన ఎంఈవోలు

### వార్తకు స్పందన



**ఆలూరు రూరల్, సెప్టెంబర్26, ప్రభాతవార్త:**

ఆలూరులోని శ్రీ చైతన్య స్కూల్‌ను మండల ఎంఈవోలు కోమలదేవి, చిరంజీవిలు గురువారం తనిఖీ చేశారు. ఈ మేరకు ప్రభాత వార్తలో శ్రీ చైతన్య స్కూల్‌కు పర్మిషన్ ఉందా అనే కథనం ప్రచురితమైన విషయం విదితమే. దీంతో ఎంఈవోలు శ్రీ చైతన్య స్కూల్‌కు పర్మిషన్ ఉందా లేదా అనే విషయాన్ని తెలుసుకునేందుకు స్కూల్‌కు వెళ్లి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంఈవోలు మాట్లాడుతూ సాయిశ్రీ స్కూల్ పేరును శ్రీ చైతన్య స్కూల్‌గా మార్చాలని ఈ సంవత్సరం జూన్ నెలలో స్కూల్ యాజమాన్యం దరఖాస్తు చేసుకున్నారని దానికి సంబంధించిన ఆర్డర్ కాపీ ఒరిజినల్ మా దగ్గర లేదని ఏవో రామిరెడ్డి తెలిపారన్నారు. శ్రీ చైతన్య స్కూల్ అప్పర్ ప్రైమరీ స్కూల్‌గా మార్చాలని డీఈవోకు దరఖాస్తు చేసుకున్న విషయం వాస్తవమేనని కాని ఆ దరఖాస్తు పై డీఈవో సంతకం, సీల్ లేదని ఆ సమయంలో డీఈవో రిటైర్డ్ అవ్వడంతో సూపరింటెండెంట్ సంతకం, సీల్ ఉండడంతో మేం దీన్ని అంగీకరించలేమని తెలిపారు. అంతేకాక సాయిశ్రీ స్కూల్ శ్రీ చైతన్య స్కూల్‌గా మారినట్లు జిల్లా అధికారుల నుంచి ఎటువంటి ఆదేశాలు మాకు అందలేదని ఎంఈవోలు కోమలదేవి, చిరంజీవిలు తెలిపారు. స్కూల్‌లో విద్యార్థులకు క్రీడా మైదానం, బాత్‌రూమ్‌లు సరిగాలేవని గుర్తించామని ఎంఈవోలు తెలిపారు. ఇదే విషయాన్ని ఉన్నతాధికారులకు నివేదిక అందజేస్తామని ఎంఈవోలు తెలియజేశారు. అలాగే శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులను తరలిస్తున్న వాహనాల పై ఏవోను వివరణ అడగ్గా మొలగవెల్లికి రూ.16వేలు, హాలహర్వికి రూ.16వేలు, హోళగుంద మండలం సులువాయి గ్రామ నుండి వచ్చే విద్యార్థులకు మరియు హుళేబీడు, తుమ్మలబీడు నుంచి వచ్చే విద్యార్థులకు రూ.16వేలు ట్రాన్స్‌పోర్ట్ ఫీజులను విద్యార్థులు తల్లిదండ్రులు చెల్లించలేమని విద్యార్థులు వారికి అందుబాటులో ఉన్న వాహనాల్లో స్కూల్‌కు వస్తున్నారని ఏవో తెలియజేశారు. పరిమితికి మించి ఆటోల్లో వస్తున్న విద్యార్థులకు ఏదైనా ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యులని ప్రశ్నించగా స్కూల్‌కు ఎటువంటి సంబంధంలేదని అది విద్యార్థుల తల్లిదండ్రులకు, వాహన డ్రైవర్‌కు సంబంధించిందని ఆయన తెలిపారు.

## కె.నాగలాపురంలో ఇది మంచి ప్రభుత్వం

- హాజరైన కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి



**గూడూరు,సెప్టెంబర్ 26, ప్రభాతవార్త ః**

గూడూరు మండలం కె.నాగలాపురం గ్రామంలో గురువారం ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి హాజరయ్యారు. అనంతరం జరిగిన సమావేశానికి సర్పంచ్ నయోమి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే ప్రసంగించారు. వంద రోజుల్లో ప్రభుత్వం సాధించిన ప్రగతిని గూర్చి వివరించారు. అంతే గాక ఇంకా ప్రజలకిచ్చిన హామీలన్నీ నెరవేరవేర్చడమే గాక స్వర్ణాంధ్ర విజన్ 2047 నాటికి ఆంధ్రను భారతదేశంలో మొదటి స్థానంలో నిలుపుతామన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాబోయే ఐదేళ్లల్లో రాష్ట్రం పురోభివృద్ధిని సాధించే దిశగా ప్రణాళికలను రూపొందించుకుంటున్నారన్నారు. అనంతరం గ్రామంలో ఎమ్మెల్యే మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి సబిహా పర్వీన్,తాహాశీల్దార్ రామాంజినేయులు,ఎంపిడివో విజయసింహారెడ్డి, మండల స్థాయి అధికారులు సనాచౌదరి,టీడీపీ నాయకులు రామాలింగారెడ్డి, అరుణ,సరేష్,గోపాల్‌రెడ్డి,పంచాయతీ కార్యదర్శి సౌందర్య తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాల అమలు కోసం ప్రజల్లోకి వెళ్తాం

- ఎమ్మెల్యే విరుపాక్షి



**దేవనకొండ,సెప్టెంబరు 26,ప్రభాతవార్త :**

అధికార టిడిపి ప్రభుత్వం 100రోజుల పాలన గురించి ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమాన్ని ఆర్భాటంగా చేసుకుంటున్నారే తప్ప ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన సూపర్‌సిక్స్‌లో కేవలం పించన్ పెంపు తప్ప సంక్షేమ పథకాలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని వాటి అమలుకు 2025 జనవరి నుండి ప్రజల్లోకి వెళ్తామని ఆలూరు ఎమ్మెల్యే బూసినే విరుపాక్షి అన్నారు. గురువారం మండల కేంద్రమైన దేవనకొండ క్రాస్‌రోడ్డులోని ఆర్‌ఆర్ ఫంక్షన్ హాల్‌లో కొత్తపేట వైసిపి నాయకుడు బాబు కూతురు వివాహ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల విజయవాడలో సంభవించిన వరదల్లో నిరాశ్రయులైన ప్రజలకు చేయూతనందించడంలో టిడిపి ప్రభుత్వం విఫలమైందన్నారు. రూ.10వేల వరద సహాయం అనేక కుటుంబాలకు అందించలేకపోయారన్నారు. పరిపాలనలో 40ఏళ్ల అనుభవం ఉందని చెప్పుకునే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సూపర్‌సిక్స్ సంక్షేమ పథకాలు ప్రజలను మరిపించడానికి తిరుపతి లడ్డూ వివాదాన్ని తెరపైకి తెచ్చారన్నారు. సంక్షేమ పథకాలు ప్రజలకు అందించేంతవరకు పోరాడతామన్నారు. ఎన్నికల్లో జనసేన పార్టీ వైపు యువత,ప్రజలు మద్దతు ఇచ్చి ఓట్లు వేశారని రాష్ట్ర డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్ కూడా సూపర్‌సిక్స్‌పై ఎలాంటి ప్రకటనలు చేయకపోవడం శోచనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మండల జడ్‌పిటిసి కిట్టు,ఎంపిపి భర్త లుముంబా,వైసిపి మండల కన్వినర్ తపాల శ్రీనివాసులు,తెర్నేకల్ సర్పంచ్ అరుణ్‌కుమార్,వైసిపి నాయకులు దివాకర్ నాయుడు,రాజన్న, గఫూర్,ప్రతాప్, పల్లెదొడ్డి చంద్రన్న,తిరుమలేష్ నాయుడు పాల్గొన్నారు.

## చెరువుకట్ట భద్రమేనా...?

- పర్యవేక్షణ లేకే ఈ పరిస్థితి... -మండలంలోని ప్రజలు ఆందోళన



**అవుకు, సెప్టెంబర్ 26, ప్రభాతవార్తః**

అవుకు పట్టణ శివారులోని పెద్దచెరువు కట్ట కుంగిన విషయం తెలిసిందే. అయితే కట్ట రిబిట్‌మెంట్ కుంగిన ప్రదేశంలో అధికారులు మట్టితో కప్పి మరమ్మత్తులు చేయడం పట్ల ఎంత వరకు భద్రంగా ఉంటుందని ప్రజలు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గురువారం సిఈ సబీర్‌బాషా మరియు ఎస్ఈ ఎంఎల్ఎన్ వరప్రసాద్ కట్టను పరిశీలించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రిజర్వాయర్‌లో ప్రస్తుతం 3.8 టిఎంసిల నీరు నిల ్వ ఉందని దాన్ని 3.5 టిఎంసిల వరకు తగ్గిస్తున్నట్లు వారు తెలిపారు. అదేవిధంగా ప్రస్తుతం రిజర్వాయర్‌కు 5 వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉందని 10 వేల క్యూసెక్కుల అవుట్‌ఫ్లో ఉన్నట్లు అధికారులు తెలిపారు. అయితే కట్ట కుంగిన చోట నీరు లిక్ అవుతుండడంతో ప్రజలు మరింత భయాందోళన చెందుతున్నారు. అసలు కట్టకు ఈ పరిస్థితి రావడానికి పర్యవేక్షణ లేకపోవడమేనని ప్రజలు తెలియజేస్తున్నారు. అసలే వర్షాకాలం కావడంతో కట్టను పర్యవేక్షిస్తు ఉండాలని కానీ అధికారుల పర్యవేక్షణ లేకపోవడం వల్లే ఈపరిస్థితి ఏర్పడిందని వారు తెలిపారు. ఒకపక్క అధికారులు ఎలాంటి భయాందోళనలు చెందాల్సిన అవసరం లేదని తెలుపుతున్నా కట్ట నుండి లీక్ అవుతున్న నీటిని చుస్తే అసలు ఈ కట్ట భద్రంగా ఉంటుందా లేదా అనే అనుమానాలు రేకెత్తుతున్నాయి. అవుకు రిజర్వాయర్ ఆయకట్టు కింద కొన్ని వేల ఎకరాల్లో పంటసాగు జరుగుతుందని ఈసమయంలో కట్ట కుంగడం పట్ల అటు ప్రజలు ఇటు రైతులు ఆందోళన చెందుతున్నారు.



## గ్రామస్తులు ప్రశాంత జీవనం గడపాలి

- శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవు
- సీఐ మంజునాథరెడ్డి



**బనగానపల్లె, సెప్టెంబర్26, ప్రభాతవార్త:**

బనగానపల్లె మండలంలోని రామకృష్ణాపురం గ్రామంలో బనగానపల్లె రూరల్ సీఐ మంజునాథరెడ్డి ఆధ్వర్యంలో గురువారం పోలీసులు కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామసభ నిర్వహించి ప్రజలను ఉద్దేశించి సీఐ మంజునాథరెడ్డి మాట్లాడుతూ గ్రామస్తులు ఎటువంటి అల్లర్లకు పాల్పకూడదని, ప్రశాంత జీవనం గడపాలని ఆయన సూచించారు. చిన్న చిన్న సమస్యలకు గొడవలకు, ఘర్షణలకు పాల్పడి కేసుల్లో ఇరుక్కోవద్దని ఆయన సూచించారు. గ్రామాల్లో ప్రజల ప్రశాంత జీవనానికి ఎవరైనా భంగం కలిగిస్తే అటువంటి వారి పై శాఖపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. అలాగే చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడకూడదని, మహిళల పట్ల మర్యాదగా వ్యవహరించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో నందివర్గం ఎస్ఐ బి.టి.వెంకటసుబ్బయ్య, అవుకు ఎస్ఐ రాజారెడ్డి, పోలీస్ సిబ్బంది తదితరు పాల్గొన్నారు.

## క్రీడల్లో సత్తా చాటి బంగారు పతకం సాధించిన విద్యార్థి

- విద్యార్థిని అభినందించిన హెచ్‌ఎం, పీడీ
- రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థి ఎంపిక



**కౌతాళం, సెప్టెంబర్26, ప్రభాతవార్త;**

మండలంలోని ఉరుకుంద జిల్లా పరషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థి, నరసింహులు, అంజినమ్మ దంపతుల చివరి కుమారుడైన నాగరాజు కర్నూలులో జరిగిన జిల్లా స్తాయి అండర్-14 పోటీల్లో ప్రతిభ కనబరిచి బంగారు పతకాన్ని సాధించాడు. ఈ మేరకు హెచ్‌ఎం సునీతాదేవి గురువారం విద్యార్థిని అభినందించారు. అండర్-14 జిల్లాస్థాయి విభాగంలో 400 మీటర్ల పరుగు పందెంలో మొదటి స్థానం సాధించి బంగారు పతకం సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడన్నారు. తమ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధనతో పాటు క్రీడల్లో రాణించేలా శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. క్రీడల్లో రాణించే వారికి మంచి భవిష్యత్ ఉంటుందని చెప్పారు. విద్యార్థి క్రీడల్లో రాణించేలా కృషి చేసిన పీడీ ఈరన్నను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పీడీ ఈరన్న, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గోనెగండ్ల మండలంలోని రెండు డెంగ్యూ కేసులు నమోదు

-జిల్లా మలేరియా అధికారి నూకరాజు
-వేముగోడు గ్రామంలో ఒక డెంగ్యూ కేసు నమోదు
-హెచ్ కైరవాడి గ్రామంలో ఒక డెంగ్యూ కేసు నమోదు



**గోనెగండ్ల సెప్టెంబరు 26 ప్రభాతవార్త**

మండల పరిధిలోని వేముగోడు,హెచ్ కైరవాడి గ్రామాలలో రెండు డెంగ్యూ కేసులు నమోదు అయినట్లు జిల్లా మలేరియా అధికారి నూకరాజు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోనెగండ్ల మండలంతో పాటు గ్రామంలోని అధికారులు పరిసరాలు శుభ్రంగా ఉంచాలని అన్నారు.నీరు నిల్వ ఉన్న ప్రాంతాలను గుర్తించి అబేట్ మరియు పైరిత్రం ద్రావణంతో పిచికారి చేయడం జరిగిందని తెలిపారు.అలాగే ప్రతి ఇంటికి తిరిగి లార్వా సర్వే చేయించడం జరిగింది.అలాగే గ్రామాల్లో పారిశుద్యం పనులు లోపించడం వలన గుంతలలో నీరు నిల్వ ఉండడం వలన కేసులు ఎక్కువగా నమోదు అవుతున్నట్లు వారు తెలిపారు. వైద్య సిబ్బంది,ఆశలు ఇంటింటికి తిరిగి లార్వా సర్వే చేయాలని ఆయన తెలిపారు. ప్రజలు కూడా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ట్రైడే ఫ్రైడే ను కచ్చితంగా పాటించాలని ఆయన కోరారు.ఈకార్యక్రమంలో డీఎల్‌పీవో నూర్జహన్,ఈవోపీఆర్డి నాగేష్,డివిజన్ మలేరియా అధికారి సాయిబాబా,పంచాయతీ కార్యదర్శులు, సూపర్‌వైజర్లు, ఆశలు,ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

## విద్యాభోదన చేయకుండ.. గదిలో బట్టలు వదిలేసి నిత్రమత్తులోకి..!

**పత్తికొండ,సెప్టెంబరు 26,ప్రభాతవార్త**

పట్టణంలోని డిగ్రీ కళాశాలలో పొలిటికల్ సైన్స్ డిపార్ట్‌మెంట్‌లో అధ్యాపకుడు విద్యాబోధనలు బోధించమంటే ఆ అధ్యాపకుడు డిపార్ట్‌మెంట్ రూంలో బట్టలు వదిలేసి అర్థనగ్నంగా బల్లపై పడుకుని మెల్లగా నిద్రమత్తులోకి జారుకున్న సంఘటన పట్టణంలో చోటుచేసుకుంది. దీన్నిబట్టి చూస్తే కళాశాల ప్రిన్సిపల్ ఎంత నిర్లక్ష్యంగా ఉందో ఇట్టే అర్థమవుతుందని పలువురు మండిపడుతున్నారు. విద్యార్థులకు విద్యాబుద్దులు నేర్పాల్సిన అధ్యాపకులు ఇలా విన్యాసాలు చేయడం సరైంది కాదని ప్రజలు,విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధ్యాపకులే ఇలా ప్రవర్తిస్తే విద్యార్థులు ఎలా శిక్షణ,క్రమశిక్షణ నేర్చుకుంటారన్నారు. ఇలాంటి అధ్యాపకులపై తక్షణమే చర్యలు చేపట్టకుండ కళాశాల ప్రిన్సిపల్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ప్రజలు,విద్యార్థులు,వారి తల్లిదండ్రులు చర్చించుకుంటున్నారు.



## ప్రతి వాహనదారుడు ఇన్సురెన్స్ చేయించుకోవాలి : ఎస్ఐ దుగ్గిరెడ్డి

**బనగానపల్లె, సెప్టెంబర్26, ప్రభాతవార్త:**

బనగానపల్లె మండలంలోని పలుకూరు గ్రామానికి చెందిన పాండురంగడు అనే వ్యక్తి విద్యుత్ షాక్‌తో మృతి చెందడంతో మృతుడి భార్య శిరీషకు శ్రీరామ్ జనరల్ ఇన్సురెన్ ్స కంపెనీ లిమిటెడ్ ద్వారా మంజూరైన ఇన్సురెన్స్ చెక్కు రూ.7లక్షలను ఎస్ఐ దుగ్గిరెడ్డి చేతుల మీదుగా శిరీషకు గురువారం అందజేశారు. వివరాల మేరకు పట్టణంలోని శ్రీరామ్ ఫైనాన్స్ నందు మండలంలోని పలుకూరు గ్రామానికి చెందిన పాండురంగడు అనే వ్యక్తి ద్విచ క్ర వాహనం తీసుకున్నారు. పాండురంగడు విద్యుత్‌షాక్‌తో మృతి చెందడం జరిగింది. సమాచారం తెలుసుకున్న శ్రీరామ్ ఫైనాన్స్ మరియు శ్రీరామ్ జనరల్ ఇన్సురెన్స్ లిమిటెడ్ కంపెనీ వారు



పాండురంగడు మృతికి సంబంధించిన సర్టిఫికెట్లను తీసుకుని ఇన్సురెన్స్ చేయడం జరిగింది. అందులో భాగంగా పాండురంగడు నామిని అయిన భార్య శిరీషకు ద్విచక్ర వాహనానికి సంబంధించిన లోన్‌ను పూర్తిగా మాఫీ చేసి అలాగే ఇంకా శ్రీరామ్ జనరల్ ఇన్సురెన్స్ కంపెనీ లిమిటెడ్ ద్వారా రూ.7లక్షల చెక్కును కూడా ఎస్ఐ చేతుల మీదుగా అందించడం జరిగింది. ఈ సందర్భంగా శిరీష మాట్లాడుతూ నా భర్తకు ఇన్సురెన్స్ గురించి పెద్దగా అవగాహన లేకపోయిన శ్రీరామ్ ఫైనాన్స్ వారు అందించిన ఈ ఇన్సురెన్స్ వల్ల ఇప్పుడు ఈ ఆర్థిక సహాయం లభించడం మాకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆమె తెలిపారు. అలాగే ఎస్ఐ దుగ్గిరెడ్డి మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా ఇను ్సరెన్స్ చేయించుకోవాలన్నారు. సదరు వ్యక్తికి ఏమైనా ప్రమాదం జరిగితే ఇన్సురెన్స్ కంపెనీల నుంచి తగిన భరోసా ఉంటుందన్నారు. కావునా ప్రతి ఒక్కరు ఇన్సురెన్స్ చేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ్ బ్రాంచ్ మేనేజర్ రఘురామిరెడ్డి, ఏవో శివప్రసాద్‌రెడ్డి, శ్రీరామ్ ఫైనాన్స్ ఎంప్లాయిస్ పాల్గొన్నారు.